Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్



హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 257 విశాఖపట్నం, 28 జూలై 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారు



దిల్లీ: జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై పోలవరం ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాద నలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవ రానికి సంబంధించి పాత బకాయిలు ఇవ్వాలని కోరామని తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నాయన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, తెదేపా ఎంపీలు సీఎం వెంట ఉన్నారు.

## విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల సేవలపై పటిష్ట చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఛైర్పర్సన్ అధ్యక్షత జరిగింది. విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయ కృష్ణన్, దినేష్ కుమార్ భాగస్వామ్యమయ్యారు.

సర్వసభ్య సమావేశంలో భాగంగా అజెండా అంశాలను జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు చదివి వినిపించగా సభ్యులు వివిధ శాఖల పనితీరుపై, ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తగా ఆయా శాఖల అధికారులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, విద్యా వ్యవస్థ సేవలపై జడ్పీటీసీ సభ్యులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చర్చ సాగించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పలు అంశాలపై స్పందించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రై డే డ్రైడే కచ్చితంగా పాటించాలని నిర్దేశించారు. కేజీహెచ్ లో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని,

(మిగతా 2లో)

## ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి ప్రోత్సాహకంగా రివార్డులు : నగర పోలీస్ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు సిబ్బంది సేవలను గుర్తిస్తూ ప్రతీ నెలా నిర్వహించే క్రైమ్ రివ్యూ మీటింగ్ నందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో ఈ నెల ఉత్తమ సేవలు అందజేసిన సిబ్బందిని ప్రోత్సహిస్తూ రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేయడం జరిగినది.

నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, మరింత సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా చర్యలు తీసుకున్న నగర సీపీ.

గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసిన పలు కేసులలో, బెయిల్ పై వచ్చి తిరిగి బాధితురాలి పై దాడి చేయుటకు ప్రయత్నించిన నిందితుడిని సకాలంలో చాకచక్యం గా అరెస్టు చేసిన పోక్సో కేసులో, బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని మరియు వ్యభిచారం చేస్తున్న విటులను సంబంధిత పోలీసు స్టేషన్

(మిగతా 2లో)

## మరో రికార్డును సొంతం చేసుకున్న విశాఖ ఉక్కు



విశాఖపట్నం: వంద మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ మరో రికార్డును సాధించింది. విశాఖ ఉక్కు పరిశ్రమ 1990 నవంబర్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. ప్లాంట్ ప్రారంభం నుంచి నేటి వరకు 100 మిలియన్ టన్నుల మైలు రాయిని అధిగమించినట్టు యాజమాన్యం తెలిపింది. ఈ ఏడాది 7.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ముడిసరకు కొరత కారణంగా 2, 3 బ్లాకఫర్నేస్‌లు మాత్రమే పనిచేస్తున్నాయి. ఇటీవల కేంద్ర ఉక్కు శాఖ మంత్రి మంత్రి కుమారస్వామి విశాఖ ఉక్కు కర్మాగారంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సమస్యలు ప్రధాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. కర్మాగారం 100 మిలియన్ టన్నుల రికార్డు సాధించడం పట్ల కార్మికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా తితిదే సేవలు



**తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు శ్రీవారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సామాన్య భక్తులకు వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా

(మిగతా 2లో)

## ఏపీ టెట్ అభ్యర్థులకు విద్యార్థులకు ఉచిత కోచింగ్‌కు ప్రకటన



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 2వ తేదీన టెట్ నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఆగస్టు 3వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ క్రమంలో మైనారిటీ విద్యార్థులకు ఏపీ టెట్-2024 పరీక్షకు సంబంధించి ఉర్దూ, తెలుగు మీడియంలలో ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రకటన వెలువరించారు. ముస్లిం, క్రిస్టియన్ (బీసీ-సీ), సిక్కులు, బుద్ధులు, జైనులు వంటి తదితర మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తామని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా మొత్తం 19 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. మైనారిటీ సంక్షేమశాఖ, ఏపీ ప్రభుత్వ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ప్రోగ్రామ్ జరగనుంది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఇచిత శిక్షణ అందిస్తారు.

**ఏపీ టెట్ 2024 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చే సెంటర్లు**

విజయవాడలోని సీఈడీఎం ప్రధాన కార్యాలయం, ఆర్‌సీఈడీఎంఏఎం కళాశాల - గుంటూరు, ఉస్మానియా కళాశాల - కర్నూలు, ఆంధ్ర విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ - విశాఖ, ఆర్కే బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ - గుంటూరు, జోయా కోచింగ్ సెంటర్ - నంద్యాల, సీఈడీఎం స్టడీ సెంటర్ - కదిరి, ప్రభుత్వ యూహెచ్ స్కూల్ - రాయదుర్గం, కుట్టి ఎడ్యుకేషనల్ సొసైటీ - అనంతపురం, ఎంయూహెచ్ స్కూల్ - మదనపల్లె, శ్రీవేంకటేశ్వర కోచింగ్ సెంటర్ - తిరుపతి, శ్రీవిద్యా కోచింగ్ సెంటర్ - తిరుపతి, డార్జిలింగ్ టాలెంట్ అకాడమీ, మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ - ప్రొద్దుటూరు, అజాద్ కోచింగ్ సెంటర్ - రాయచోటి, గవర్నమెంట్ హైస్కూల్ - కంభం, భావపురి విద్యాసంస్థలు - బాపట్ల, నోబుల్ కళాశాల - మచిలీపట్నం వెంకటసాయి అకాడమీ - కడప.

కాగా ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ

(మిగతా 2లో)

## సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు



వికసిత్ భారత్ దిశగా అద్భుతమైన బడ్జెట్‌ను మోదీ సర్కారు ప్రవేశ పెట్టిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "పేదల సాధికారత కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. ఈ బడ్జెట్‌లో పేదల అభ్యుదయానికి పెద్దపీట వేశాం. రైతుల పంటకు కనీస మద్దతు ధర కల్పించే దిశగా చర్యలు తీసుకున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత స్కీం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన. ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో తెలంగాణలో భారాస ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలకుపైగా రైల్వే బడ్జెట్‌ను తెలంగాణకు కేటాయించాం. 48 వేల కోట్ల రూపాయల రోడ్డు ప్రాజెక్టులు తెలంగాణలో చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్లు విస్తరణ చేస్తాం. రామగుండం ఎరువుల కర్మాగారం తిరిగి ఓపెన్ చేశాం. సీఎం నీతి

(మిగతా 2లో)

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న మోదీ కల



**విజయవాడ, (పీఐబీ):** ఈ నెల 23న సమర్పించిన కేంద్ర బడ్జెట్ 2024-25 చారిత్రాత్మకమైనదని, భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చా లన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలను సాధించే దిశగా రూపుదిద్దుకుందని కేంద్ర సమాచార & ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డా.ఎల్ మురుగన్ అన్నారు.

2024-25 బడ్జెట్‌పై శనివారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ రికార్డు స్థాయిలో మూడోసారి విజయం సాధించడం ఆ కలను నిజం చేస్తుందని అన్నారు.

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మిత్రపక్షాల కూటమి అధికారంలోకి రావడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ శక్తితో అభివృద్ధి జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

2023-24లో నమోదైన 8.2% జీడీపీ వృద్ధి రేటును పునాదిగా చేసుకుని దేశాన్ని మరింత మహోన్నతంగా నిర్మించడానికి, రాబోయే రెండేళ్లలో భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే సంస్కరణలను కొనసాగించడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆదాయాన్ని పెంచడానికి ఎఫ్‌డీఐ నియమాలు, విధానాలను సులభంగా మార్చారని చెప్పారు.

సాంఘిక సంక్షేమ రంగానికి గత బడ్జెట్‌లో రూ.11 లక్షల కోట్లు కేటాయించగా, ఇప్పుడు రూ.23 లక్షల కోట్ల కేటాయించామన్నారు. సంక్షేమ కార్యక్రమాల ప్రభావాన్ని పర్యవేక్షించేందుకు ఫలిత ఆధారిత విధివిధానాలపై దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు.

పీఎం-ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలకు గణనీయంగా పెరిగిన కేటాయింపులు ఆరోగ్య సంరక్షణను మెరుగుపరుస్తాయని డా.మురుగన్ చెప్పారు.

ఈ బడ్జెట్‌లో పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, జాతీయ జీవనోపాధి మిషన్, స్టాండ్-అప్ ఇండియా వంటి కార్యక్రమాలకు కూడా కేటాయింపులు పెంచినట్లు మంత్రి వివరించారు. ఇది, హస్తకళాకారులు, చేతివృత్తులు, స్వయం సహాయక సంఘాలు, ఎస్సీ/ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలు, వీధి వ్యాపారులకు సాధికారత కల్పిస్తుందని, కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఊతమిస్తుందని అన్నారు.

సమగ్ర శిక్ష అభియాన్, పీఎం-పోషన్, పీఎం-శ్రీ పథకాలకు కేటాయింపులు పెంచినట్లు వెల్లడించారు. దీనివల్ల, మౌలిక సదుపాయాలు, బోధన అభ్యాస వనరులు, పోషకాహార మద్దతును పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రాధాన్యత పథకాలకు గణనీయమైన ప్రోత్సాహం అందుతుందన్నారు.

ఆరోగ్య రంగానికి గతంలోని రూ.2.5 లక్షల కోట్ల కేటాయింపులను ఇప్పుడు రెట్టింపు చేసి రూ.5.85 లక్షల కోట్లు కేటాయించామని డా.మురుగన్ చెప్పారు. ఆరోగ్య సంబంధిత కేటాయింపులను గత ఏడాది కంటే 13 శాతం పెంచామని, ప్రజల ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలకు కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు.

వచ్చే రెండేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు కోటి మంది రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి మారతారని, ఆ ఉత్పత్తులకు ధ్రువీకరణ & బ్రాండింగ్ అందిస్తామన్నారు. ఈ ఏడాది వ్యవసాయం & అనుబంధ రంగాల కోసం రూ.1.52 లక్షల కోట్లతో 10,000 'నీడ్ బేస్డ్ బయో-ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ల'ను ఏర్పాటు చేయనున్నట్లు డా.మురుగన్ తెలిపారు.

పప్పుధాన్యాలు,

(మిగతా 2లో)


శ్రద్ధాంజలి



ప్రముఖ వ్యాపారవేత్త
శ్రీ కోరుకొండ కాసులు (కాశి) గారు
తేది 18-07-2024 న గురువారం స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతించుచున్నాము.
తేది : 29-07-2024న సోమవారం నాడు శ్రీ సీతారామ కళ్యాణ మండపం, కోట్నీవీధి, అనకాపల్లి నందు నిర్యాణం (పెద్దకర్మ) జరిపించుటకు దైవజ్ఞులు నిర్ణయించినారు. కావున తెలియపరచడమైనది.
ఇట్లు
కుటుంబ సభ్యులు

## స్టంట్ చేస్తూ, కాలుచేయి పోగొట్టుకున్న యువకుడు: రైల్వే పోస్టు వైరల్

ముంబయి: సామాజిక మాధ్యమాల్లో ఫాలోవర్లు.. లైక్స్ కోసం యువత ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్నారు. ప్రమాదమని తెలిసినా నడిరోడ్లు, రైలు పట్టాలు, ఎత్తైన ప్రాంతాల్లో రీల్స్ చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. తాజాగా సెంట్రల్ రైల్వే రీల్స్ గురించి సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. రైల్వే స్టేషన్‌లో ప్రమాదకర స్టంట్లు చేయడం మానుకోవాలని అవగాహన కల్పిస్తూ ఆ యువకుడికి సంబంధించిన ఘటనను పోస్ట్ చేసింది.

అందులో కదులుతున్న రైలును మస్జిత్ షా యువకుడు రెండు చేతులతో పట్టుకొని స్టంట్లు చేస్తూ కనిపించాడు.అలా చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒక కాలు, చేయి కోల్పోయాడని తెలుపుతూ యువకుడికి సంబంధించిన క్లిప్‌ను రైల్వే పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది.

ఇటీవల యువకుడి స్టంట్స్ వీడియో వైరల్‌గా మారడంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారని, అదుపులోకి తీసుకోవడానికి వెళ్లగా ఒక కాలు, చేయి కోల్పోయిన స్థితిలో కనిపించాడని అధికారులు తెలిపారు. ఏప్రిల్ 14న రైల్వే స్టేషన్‌లో రీల్స్ చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఒక చేయి, కాలు కోల్పోయానని తెలిపాడు.

యువత ప్రమాదకర స్టంట్లు చేయకుండా నివారించేందుకు మస్జిత్ షా ఘటన ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ పేర్కొన్నారు. రైళ్లు, రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌లపై ఎవరైనా ఇటువంటి స్టంట్లు చేస్తే వెంటనే 9004410735 లేదా 139 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. పోస్ట్ వైరల్‌గా మారడంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'రీల్స్ మాయలో ఎంతో మంది యువత ఇలా ప్రమాదాల బారిన పడుతున్నా..మిగిలిన వారు తమ వైఖరిని మార్చుకోవట్లేదు' అంటూ ఓ నెటిజన్ స్పందించారు. మరొకరు స్పందిస్తూ 'ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలి..జైలు శిక్ష విధించాలి' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గంజాయి మత్తులో అడ్డదారులు తొక్కిన యువజంట



తిరుపతి(వైద్య విభాగం, మహిళా వర్సిటీ): న్యాయ విద్య చదువుకొని ఉన్నతంగా జీవించాల్సిన యువ దంపతులు గాడితప్పారు. గంజాయికి బానిసలై.. అడ్డదారులు తొక్కారు. సహచర విద్యార్థి అయిన యువతిని ఆ మత్తు ఊబిలోకి దించారు. అత్యాచారానికి పాల్పడి.. ఆమె నుంచి డబ్బు డిమాండు చేసిన ఘటన తిరుపతి జిల్లాలో కలకలం రేపింది. తిరుపతి గ్రామీణ పోలీసులు, బాధితుల వివరాల మేరకు.. కర్నూలు జిల్లా కల్లూరు మండలానికి చెందిన యువతి (22) నాలుగేళ్ల కిందట తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ కోర్సులో చేరారు. కొంతకాలం కళాశాల వసతిగృహంలో ఉండేవారు. ఆ సమయంలో తిరుపతి గ్రామీణ మండలం పుదిపట్లలో నివాసం ఉంటున్న సహచర విద్యార్థిని సదాశివం ప్రణవకృష్ణ (35)తో స్నేహం ఏర్పడింది. తరచూ ఆమె ఇంటికి వెళ్లివచ్చేవారు. ఆ సమయంలో ప్రణవకృష్ణ భర్త కృష్ణకిషోర్‌రెడ్డితో పరిచయమైంది.

తిరుపతి జిల్లా భాకరాపేటకు చెందిన అతను ఎస్వీయూ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ చివరి ఏడాది చదువుతున్నాడు. గంజాయికి బానిసలైన దంపతులిద్దరూ అప్పుడప్పుడూ ఇంటికి వచ్చే యువతికి కూడా అలవాటు చేశారు. యువతి మైకంలో ఉన్నప్పుడు కృష్ణకిషోర్‌రెడ్డి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ దృశ్యాలను అతని భార్య చిత్రీకరించింది. తరువాత వాటిని చూపి బెదిరించి యువతి నుంచి బంగారు నగలు తీసుకున్నారు. చివరకు ప్రణవ్‌కృష్ణ ఆ ఫొటోలు, వీడియోలను బాధిత యువతి సోదరుడితోపాటు ఆమెకు కాబోయే భర్తకు పంపి డబ్బులు డిమాండు చేశాడు. దీంతో కుటుంబ సభ్యులు ఈ నెల 25న తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు శుక్రవారం నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణకిషోర్‌రెడ్డి, ప్రణవకృష్ణలను ఆయా వర్సిటీల నుంచి సస్పెండ్ చేశారు.

## సెయింట్ జోసెఫ్స్ లో ముగిసిన బయోకెమిస్ట్రీ జాతీయ సదస్సు

సెయింట్ జోసెఫ్ కళాశాల లో బయోకెమిస్ట్రీ విభాగం అధ్వర్యం లో నిన్నటి నుండి జరుగుతున్న "బయోలాజికల్ సైన్స్‌లో ఇటీవలి పురోగతి"రెండు రోజుల జాతీయ సదస్సును విజయవంతంగా పూర్తయిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఐపీఈ వ్యవస్థాపకుడు ప్రొ.వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ పర్యావరణ అనుకూల జీవనం మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి మాట్లాడారు. గౌరవ అతిథులు, డాక్టర్ వై లక్ష్మీప్రభ మరియు డాక్టర్ రాధా కృష్ణ భారతదేశం అంతటా శాస్త్రీయ జ్ఞా నాన్ని వ్యాప్తి చేయడానికి రెండు రోజులను ఉపయోగించుకున్నందుకు పాల్గొన్నవారిని అభినందించారు.



కన్వీనర్ డాక్టర్ పి.మేరీ అనుపమ మాట్లాడుతూ సదస్సును విజయవంతం చేసినందుకు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ అనుపమ డాక్టర్ మౌసమి శంకర్, డాక్టర్ భాస్కర సుధ, డాక్టర్ హరిణి, డాక్టర్ రెజీనా, డాక్టర్ పికె. జయలక్ష్మి,డాక్టర్ వీరబ్రహ్మం , 150 మందికి పైగా పాల్గొన్నారు.

### పంచాంగం

ఆదివారం 28 -07-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. అష్టమి రా. 10.47 |
| నక్షత్రం | : అశ్విని ప. 03.54 |
| వర్జ్యం | : ప. 12.19 ల 01.39 |

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం -2025 కోసం దరఖాస్తుల గడువు 2024 ఆగస్టు 31 వరకు పొడిగింపు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 5 సంవత్సరంల పైబడి 18 సంవత్సరాలకు మించని వయస్సు ఉన్న (ఈ సంవత్సరం జులై 31 నాటికి) వయస్సు గల భారతదేశంలో నివసిస్తున్న ఏ చిన్నారి అయినా ఈ అవార్డుకు అర్హులు. కేంద్ర ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సారథ్యంలో పురస్కారాలకు దరఖాస్తులను గతంలో జులై 31 చివరి రోజుగా ప్రభుత్వం గడువు విధించింది.ఈ గడువు పెంపు చేయాల్సిందిగా దేశ వ్యాప్తంగా అందిన విజ్ఞప్తులను పరిశీలనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు కల్పించిందని అన్నారు.

సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనపరుస్తున్న భారత దేశ సంతతికి చెందిన బాలలు ఈ వెబ్సైట్, https://awards.gov.in నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకునేందుకు విరివిగా బాలలకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు ఏపి ఎస్సి పిసిఆర్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల సేవలను విస్తృతం చేయాలి

ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, వ్యవసాయ విధానాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో సేవలను మెరుగుపర్చాలని చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలని, పాఠశాలల్లో, వసతి గృహాల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్దేశించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై స్పందించారు.

**పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి : పల్లా శ్రీనివాసరావు**

జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, గుత్తేదార్లు దానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తుంగ్లాం పాఠశాల స్థలం ఆక్రమణకు గురైందని, పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలి : బండారు సత్యనారాయణ మూర్తి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలని, ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా ప్రీమియం వసూలు చేస్తున్నప్పటికీ రైతులకు భీమా అందటం లేదని సభ్యులు ప్రస్తావించిన అంశానికి మద్దతు ఇస్తూ.. దీనిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీని లాభాల బాటలో నడిపించేందుకు సమష్టి కృషి చేయాల్సి ఉందన్నారు. పీపీపీ విధానంలో నడిపిస్తే అందరికీ ఆమోదయోగ్యంగా, లాభదాయకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

**విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తేవాలి : కె.ఎస్.ఎన్. రాజు**

చోడవరం మండలం గంధవరంలో నిర్మించతలపెట్టిన విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్వపరాలు తెలుసుకొని నివేదిక రూపొందించాలని, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుచ్చయ్యపేట మండల పరిధిలోని కొండెంపూడిలో నిర్మించ తలపెట్టిన కృషి విజ్ఞాన్ కేంద్రం సేవలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. వడ్డాది, నాయుడుపాలెం రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు విన్నవించారు.

**ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి : సుందరపు విజయ్ కుమార్**

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు. కోసూరు జడ్పీ హైస్కూల్ స్థలం ఆక్రమణకు గురైందని జడ్పీటీసీ సభ్యుడు ప్రస్తావించగా దానిపై ఎమ్మెల్యే స్పందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈయన లేవనెత్తిన అంశాలపై కొంతమంది సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

**ప్రజా సమస్యలపై చర్చ సాగాలి : పంచకర్ల రమేశ్ బాబు**

జిల్లా పరిషత్ వేదికగా సాగే సమావేశాల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చ సాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయకూడదని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఘటనలను, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

**వైద్యాధికారుల స్పందన, తీరు మారాలి : రేగ మత్స్యలింగం**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాల్సిన నైతిక బాధ్యత వైద్యాధికారులపై ఉందని, ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని అరుకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం పేర్కొన్నారు. ఇటీవల ఒక వైద్యాధికారి నుంచి ఎదురైన చేదు అనుభవాన్ని ఆయన సభలో ప్రస్తావిస్తూ.. వైద్యాధికారుల స్పందన, పనితీరు మారాలని హితవు పలికారు.

**కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలి : వేపాడ చిరంజీవి రావు**

ఉత్తరాంధ్ర జిల్లాలకు అతి ప్రధానమైన కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలని, గతం కంటే మెరుగైన రీతిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీహెచ్ లో సంస్కరణలు తీసుకురావాలని, గతం కంటే మార్పు చూపిస్తూ సేవలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల ఫోన్లు చేస్తే అధికారులు తక్షణమే రెస్పాండ్ అవ్వాలన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా కేజీహెచ్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని హితవు పలికారు. సుపరిపాలన అందించేందుకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు.

**మార్చురీలో డబ్బులు వసూళ్లు ఆపాలి : వరుదు కళ్యాణి**

కేజీహెచ్ మార్చురీ వద్ద బాధితుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, అవసరానికి మించిన వస్తువులు కొనుగోలు చేయిస్తున్నారని పలువురు జడ్పీటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని ఉటంకిస్తూ.. పూర్తిస్థాయి విచారణ జరిపించి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజల్లో గందరగోళం నెలకొందని.. పూర్తిగా అవగాహన కల్పించి విక్రయాలు జరపాలని సూచించారు.

సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాలపై విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని బదులిచ్చారు.

**స్థాయీ సంఘాల నూతన సభ్యులను ఎంపిక చేస్తూ నిర్ణయం**

జిల్లా పరిషత్ పరిధిలోని ఏడు స్థాయీ సంఘాలకు నూతన సభ్యులను ఎంపిక చేస్తూ జడ్పీ ఛైర్పర్సన్ ప్రపోజల్ పెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్యేలను ఆయా కమిటీలకు నూతన సభ్యులుగా ఎంపిక చేస్తూ సభ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జడ్పీ సీఈవో పేర్లను చదివి వినిపించారు. అలాగే ఏపీ మినిస్టీరియల్ రూల్స్ ప్రకారం జడ్పీ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ కమ్ క్లర్క్, టైపిస్ట్ కమ్ క్లర్క్ పేర్లను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా, సీనియర్ అసిస్టెంట్ పేరును సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా మార్చినట్లు జడ్పీ సీఈవో వెల్లడించారు.

**నూతన ఎమ్మెల్యేలకు సత్కారం**

ఇటీవల రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలను గౌరవ సూచకంగా సర్వసభ్య సమావేశంలో భాగంగా జడ్పీ ఛైర్పర్సన్, కలెక్టర్లు, జడ్పీటీసీ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలను బహుకరించారు.

**రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు మృతికి సంతాపం**

సర్వసభ్య సమావేశంలో భాగంగా ఇటీవల మృతి చెందిన రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు తలారి రమణమ్మకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సంతాపం ప్రకటించారు. రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.

### ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి ప్రోత్సాహకంగా రివార్డులు : నగర పోలీస్ కమిషనర్

కు అప్పజెప్పిన పోలీసు డ్రైవర్ కు, డికొయ్ ఆపరేషన్ నందు వీడ్ ఆయిల్, సింథటిక్ డ్రగ్స్ తో పాటూ గంజాయి స్వాధీనం చేసుకున్న కేసు వంటి పలు కేసులు ఛేదించుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 81 మంది పీసీ నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు సిపి రివార్డులు మంజూరు చేసి, సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా ఈ రోజు నెలవారీ నిర్వహించే క్రైమ్ మీటింగ్ కు ముందు నగర పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇవ్వడం జరిగినది.

ముందెన్నడూ లేని విధముగా సిపి గారు తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఎంతో ప్రేరణ గా ఉందని తెలుపుతూ సిపి డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

### శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యవంతంగా తితిదే సేవలు

పనిచేస్తానన్నారు. వేంకటేశ్వరుని ఆశీస్సులతో తితిదే అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెంకయ్య చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ భూ వరాహస్వామిని దర్శించుకున్నారు.

### ఏపీ టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌కు

(టెట్) పరీక్షలు ఏకంగా అక్టోబర్ 3 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి వెలువడిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ నేపథ్యంలో ఏపీ సర్కార్ మరోసారి టెట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీఎస్సీలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. టెట్ ఆన్‌లైన్ మాక్‌టెస్టులు సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభమవుతాయి. హాల్‌టికెట్లను జులై 22 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రొవిజినల్ కీ అక్టోబర్ 4 విడుదల చేసి, అక్టోబర్ 5 నుంచి ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అక్టోబర్ 27న ఫైనల్ ఆన్సర్ కీ విడుదలవుతుంది. టెట్ ఫలితాలు నవంబర్ 2న విడుదల చేస్తారు.

### సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు

ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు. ముఖ్యమంత్రికి ఏవైనా విభేదాలు ఉంటే.. తన అభిప్రాయాన్ని నీతి ఆయోగ్ సమావేశానికి హాజరై తెలపాలి" అని సూచించారు.

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న మోదీ కల

నూనెగింజల సాగులో స్వయంసమృద్ధిని సాధించడానికి ఆయా పంట దిగుబడులు, నిల్వ, మార్కెటింగ్‌ను కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేస్తుందని చెప్పారు. ఆవాలు, వేరుశెనగ, నువ్వులు, సోయాబీన్, పొద్దు తిరుగుడు వంటి నూనె గింజల సాగులోనూ స్వయంసమృద్ధి సాధిస్తామన్నారు. రైతులు, వారి వ్యవసాయ భూములను కవర్ చేసేలా 'డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల'ను (డీపీఐ) రాష్ట్రాల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

ఉత్పాదకతను పెంచేందుకు చేపడుతున్న వ్యవసాయ పరిశోధనలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేపడుతుందని డా.మురుగన్ తెలిపారు. అధిక దిగుబడినిచ్చే & వాతావరణ మార్పులను తట్టుకోగల 109 కొత్త వంగడాలను విడుదల చేస్తామని ప్రకటించారు.

బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ దేశంలోని తూర్పు ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి 'పూర్వోదయ' అనే ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని డా.మురుగన్ చెప్పారు. ఇది మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, వికసిత్ భారత్‌ను సాధించే దిశగా తూర్పు ప్రాంతాన్ని ఇంజిన్‌గా మార్చేందుకు ఆర్థిక అవకాశాలు కల్పిస్తుందన్నారు.

గతంలో తీసుకున్న ముద్ర రుణాలను తిరిగి చెల్లించిన పారిశ్రామికవేత్తలకు ఆ పథకం కింద రుణ పరిమితిని ప్రస్తుతమున్న రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు కేంద్ర మంత్రి చెప్పారు.

తయారీ, సేవ పరిశ్రమలను బలోపేతం చేయడానికి, ఎంఎస్ఎంఈలకు మద్దతు ఇవ్వడానికి రూ.100 కోట్ల వరకు యంత్రాలకు ఏ విధమైన తనఖా అవసరం లేకుండా క్రెడిట్ గ్యారెంటీ అందిస్తున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. రుణగ్రహీతలపై ఒత్తిడి లేకుండా చేసేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించేందుకు టర్నోవర్ పరిమితిని రూ.500 కోట్ల నుంచి రూ.250 కోట్లకు తగ్గించామని చెప్పారు. రాష్ట్రాల నేతృత్వంలో వృద్ధిని సాధించడానికి ఈ మార్పులు తీసుకొచ్చామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమల సహకారంతో యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం కొత్త కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రకటించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దాదాపు 20 లక్షల మంది యువత వచ్చే 5 సంవత్సరాల్లో నైపుణ్యం సాధిస్తారని, 1,000 పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఒక హబ్‌గా మారుస్తామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల కింద ఇప్పటివరకు ఎలాంటి లబ్ధి పొందని యువతను దృష్టిలో పెట్టుకుని, దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణం అందజేసేందుకు ఆర్థిక సాయం ప్రకటించామని తెలిపారు.

1 కోటి ఇళ్లు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందేందుకు వీలుగా పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడానికి ప్రారంభించిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనకు విశేష స్పందన వచ్చిందని డా.మురుగన్ తెలిపారు.

జనాభా పెరుగుదల కారణంగా కొత్తగా అర్హత పొందిన 25,000 గ్రామీణ ప్రాంతాలకు, 'ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన' నాలుగో దశ కింద, అన్ని వాతావరణాలను తట్టుకునే రహదార్లు నిర్మిస్తామని వెల్లడించారు.

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ల తర్వాత ప్రత్యేక కేటాయింపులు జరిగాయన్న కేంద్ర మంత్రి, పోలవరం ప్రాజెక్టు, పారిశ్రామిక కారిడార్ వంటివాటిని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ.15,000 కోట్లు, పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు అదనపు నిధులు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు నిధులు, ప్రకాశం జిల్లాను ప్రత్యేకంగా చేర్చడం ద్వారా రాయలసీమ, ఉత్తర ఆంధ్రలోని ఏడు వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం "ప్రత్యేక ఆర్థిక సాయం" అందిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర రైతులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు ఆర్థికసాయం అందించి త్వరగా పూర్తి చేసేందుకు కేంద్రం సంపూర్ణంగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి డా.మురుగన్ స్పష్టం చేశారు.

# వి-శాఖ సమాచారమ్

ఆదివారం 28-07-2024


## విద్వాన్ సర్వత్ర పూజ్యతే!

ధనం మూడు రకాలుగా ఉంటుంది. ఒకటి బాహ్యంలో ఉండే భౌతికమైన ధనం. రెండవది మానసిక ధనం. మూడవది పుణ్యరూపమయిన ధనం.

ఈమూడూ సమానమైన ప్రాతినిధ్యాన్ని, సమానమైన ప్రతిపత్తిని పొంది ఉంటాయి.

అయితే శాస్త్రాన్ని అన్వయం చేసుకోకపోతే మాత్రం బాహ్యంలో ధనమున్నప్పటికీ అది ప్రమాదహేతువై కూర్చుంటుంది.

అందుకే శంకరాచార్యులవారు సౌందర్యలహరిలో సరస్వతీదేవి, లక్ష్మీదేవి.. ఇద్దరి అనుగ్రహం అవసరమేనని అంటారు.

సరస్వతీ కటాక్షంలేని లక్ష్మీ దేవికటాక్షం బాహ్యంలో భయ హేతువు. ఐశ్వర్యం ఉంది. చదువు లేదు. ఎక్కడ సంతకం పెట్టాలో తెలియదు, ఎవడేంచేస్తాడో తెలియదు. అంతరంలో ఎక్కడ దానం చేయాలో తెలియదు, అపాత్రదానం చేసి తన కున్న వైభవాన్ని పాడుచేసుకుంటాడు.

అదే సరస్వతీ కటాక్షంతో కూడుకున్న లక్ష్మీ కటాక్షంలో అభ్యున్నతి పొందడానికి అవకాశంఎక్కువగా ఉంటుంది. సరస్వతీ కటాక్షమున్నవారికి లక్ష్మీకటాక్షం లేకపోవడం అన్నమాట ఉండదు.

**విద్వాన్ సర్వత్ర పూజ్యతే.!**

ఎంత చదువున్నా తాదాత్మ్యత చెందడు. ప్రసాద బుద్ధితో బతుకుతుంటాడు.

'ఇవన్నీ నావి కావమ్మా. నీ పాదాలు పట్టుకోవడం చేత వచ్చిన కీర్తి'

**రెండవది మానసిక ధనం.**

అంటే శాంతి. శాస్త్ర ప్రకారం మనం ఏది చేసినా 'ఓం శాంతిః శాంతి శాంతిః' అంటాం. తాను శాంతంగా ఉండాలి. పదిమందిని శాంతంగా ఉంచగలగాలి. ప్రశాంతంగా ఉండడంకన్నా ఐశ్వర్యం లోకంలో మరొకటి ఉండదు. బాహ్యంలో ఎంత ఐశ్వర్యవంతుడయినా తనకింకా ఏదో లేదనే బాధతో బతికేవాడు దరిద్రుడు. తనకి ఏం లేకపోయినా నాకేం తక్కువయిందని'..అన్నభావనతో బతికేవాడు మహదైశ్వర్యవంతుడు.

కొంతమంది పూరింట్లో ఉన్నా ఎంతో తృప్తిగా జీవిస్తుంటారు.

పెద్దపెద్ద రాజభవంతుల్లో ఉన్నా ఇంకా ఏదో లేదని ఎప్పుడూ వెంపర్లాడుతుండేవాడు నిత్య దరిద్రుడు.

అందుకే మానసికమైన ధనం భౌతికమైన ధనం కన్నా చాలా గొప్పది. ఐశ్వర్య మయినా, ఆనందమయినా మానసిక మైన ధనాన్ని ఆవహించి ఉంటాయి.

**మూడవది పుణ్యధనం.**

ఇక్కడ ప్రశాంతంగా ఉన్నావు. మంచిదే. ఇక్కడ ధనవంతుడిగా ఉన్నావు. మంచిదే. కానీ జన్మ పరంపర ఇక్కడితో ఆగిపోతుందని నమ్మకం ఏమిటి? కలుగుతుందనీ, దానివల్ల పునరావృతి పొందవనీ, మళ్ళీ జన్మ స్వీకరించవనీ నమ్మకమేం లేదుగా! ఇప్పుడు నీవు అనుభవిస్తున్న ఐశ్వర్యం కానీ, ప్రశాంతత కానీ గత జన్మల పుణ్యఫలమేగా! దానిని నీవు అనుభవిస్తున్న కొద్దీ ఖర్చయిపోతుంటుందిగా! మరి వచ్చే జన్మకి పుణ్యం ఎక్కడి నుంచి వస్తుంది? ఇక్కడి ధనాన్ని, ఇక్కడి పుణ్యాన్ని, ఇక్కడి తెలివిని, ఇక్కడి శక్తిని పుణ్యం కింద మార్చుకోవాలిగా! అదెలా మారుతుంది?

పాండిత్యం ఉంటే నీకున్న పాండిత్యాన్ని పదిమందికీ పంచి పెట్టడానికి ఉపయోగిస్తే అది అందరికీ చేరుతుంది. తరగని సంపదలా నీ వద్దే ఉంటుంది కూడా! అందుకే

'విద్వాన్ సర్వత్ర పూజ్యతే !'

## 2.2 కోట్ల చోరీ కేసు.. గంటల వ్యవధిలో ఛేదించిన పోలీసులు

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు చెందిన రూ.2.2 కోట్ల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితుడు అశోక్‌ను అదుపులోకి తీసుకుని.. డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వివరాలను ఎస్పీ నర్సింహ కిశోర్ మీడియాకు వెల్లడించారు. హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలలో డబ్బులు నింపే ఏజెన్సీ తరఫున అశోక్ పనిచేస్తున్నాడని.. పక్కా ప్రణాళికతోనే అతడు నగదు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ కళ్లు గప్పి అశోక్ పరారైనట్లు తెలిపారు. ఫిర్యాదు అందగానే 5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గంటల వ్యవధిలో కేసును ఛేదించినట్లు చెప్పారు. నిందితుడు విలాసాలకు అలవాటు పడి చోరీకి ప్లాన్ చేశాడని వివరించారు. ఏటీఎంలకు ఎప్పుడు ఎక్కువ డబ్బులు వస్తాయో ముందుగానే గుర్తించి చోరీకి తేదీని కూడా నిందితుడు ముందుగానే నిర్ణయించుకున్నాడని తెలిపారు. సాంకేతిక ఆధారాలు.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు ఎస్పీ వివరించారు.

మాచరమెట్లకు చెందిన వాసంశెట్టి అశోక్‌కుమార్(27) డిగ్రీ చేశాడు. రాజమహేంద్రవరంలోని ఏటీఎంలలో నగదు నింపే హెచ్‌టీసీ అనే ప్రైవేటు ఏజెన్సీ సంస్థలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నగరంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు సంబంధించిన 11 ఏటీఎంల్లో నగదు నింపేందుకు శుక్రవారం మధ్యాహ్నం ఏజెన్సీ ఇచ్చిన రూ.2,20,50,000 చెక్కును దానవాయిపేట హెచ్‌డీఎఫ్‌సీ శాఖకు వెళ్లి నగదుగా మార్చాడు. ఆ సొమ్ము ఇనుప పెట్టెలో సర్దుకుని వ్యక్తిగత కారులో పరారయ్యాడు. పోలీసులు అతడి సెల్‌ఫోనును ట్రాక్ చేసి పట్టుకున్నారు.

## మైనారిటీ మోర్చ ఆధ్వర్యంలో అబ్దుల్ కలామ్'కు ఘన నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా లో భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ ఇబ్రాహీం బాష ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్. 'ఏపీజే అబ్దుల్ కలామ్' 9వ వర్థంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ జీవిత చరిత్ర వివరించారు. అనంతరం ఇబ్రహీం బాష మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. తండ్రి టైలరింగ్ చేస్తూ ఇద్దరు కుమారులను పెంచారన్నారు. పెద్ద కుమారుడైన అబ్దుల్ కలామ్ తన చిన్నతనం నుంచి పేపర్ బాయ్ గా పనిచేస్తూ వచ్చిన డబ్బులతో చదువు కుంటూ తండ్రి కి చేదోడు వాదోడుగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు మాస్టారు, అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డెడ నాగేశ్వరరావు, ఓ బి సి మోర్చా స్టేట్ సెక్రటరీ కర్రి రామకృష్ణ గారు, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్ గారు, బి ఎం ఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు శ్రీరాములు గారు, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బృహన్, షేక్ సలీమా, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కోసూరి మోహనరావు, దొడ్డి భరత్ మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జియో నెట్ వర్క్ సమస్యలు పరిష్కారం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం వారంతలో గత పది రోజుల నుండి సెల్ఫోన్లో వినియోగించే జియో సిమ్ కార్డ్ రీఛార్జ్ వినియోగదారుల సేవలు నిలిచిపోయాయని సీఐటీయూ జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆవేదన వక్తం చేశారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఇంచార్జ్ ఏఓ కె. చంద్రమోహన్ కు జియో నెట్వర్క్ సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ జియో రీఛార్జ్ లు పెరిగినప్పటి నుండి ఫోన్ కాల్స్ చేయడం లేదని,తెలిపారు. అత్య వసర మైన సమాచారం ఇవ్వడానికి అవకాశం లేదని, నెట్ కూడా అంతంత మాత్రమే పనిచేస్తుందని మండిపడ్డారు.

జియో సిమ్ కార్డ్ వినియోగదారుల సేవలు వినియోగించుకోవడం కోసం ఒకనెల మూడు నెలలు రీఛార్జిలు చాలామంది చేయించుకున్నారని, వారికి కాల్స్ ఇబ్బందులతోపాటు, ఆర్థిక నష్టము కూడా వచ్చిందని వాపోయారు. ఎందు కిలా జరుగుతుందని కనీస సమాచారం ఇచ్చేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తమరు సమగ్రమైన సమగ్రమైన విచారణ జరిపించి జియో సిమ్ యాజమాన్యంపై చర్యలు చేపట్టి జియో సిమ్ కార్డు రీఛార్జ్ వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ విషయంపై చంద్రమోహన్ వెంటనే స్పందించి జియో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. సిగ్నల్ సమస్యలు ఉన్నటువంటి ప్రాంతాలవారీగా వివరాలు తెలుసుకున్నారు. వెంటనే సిగ్నల్ సమస్య లేకుండా చర్యలు చేపడతామని జియో సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఉమామహేశ్వరరావు, బంకూరు సూరిబాబు, లక్ష్మణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలోని మురుగునీరు, చెత్తాచెదారాలు నిల్వ ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య పక్షోత్స వాలలో భాగంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు పెదబరడ పంచాయతీ సెక్రెటరీ కే పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు శనివారం నాడు పంచాయతీ సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లతో కలిసి పంచాయతీలోని పలు గ్రామాలలో పారిశుధ్య పనులను నిర్వహించామన్నారు. అందులో భాగంగా లోతుగడ్డ జంక్షన్ గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందకుండా, లార్వా దశలోనే దోమలు అంతమయ్యే విధంగా ఆయిల్ బాల్లను తయారుచేసి నిల్వ ఉన్న నీటిలో వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాలోని డ్రగ్స్ నియంత్రణ కోసం కళాశాలల ప్రిన్సిపల్స్ పాత్ర కీలకం



విజయనగరం జిల్లాలోని డ్రగ్స్ ను పూర్తి స్థాయిలో నియంత్రణ చేయడం కోసం కళాశాలల ప్రిన్సిపల్స్ వసతి గృహా సిబ్బంది కీలక పాత్ర పోషించి విద్యార్థులు ప్రవర్తన పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు.

ఈ రోజు విజయనగరం జిల్లా స్థాయి అధికారులు ఆధ్వర్యంలో విజయనగరం పట్టణం ధర్మపురి జంక్షన్, షిరిడీ సాయిబాబా గుడి సమీపంలో గల అపెక్స్ కళాశాలలో బాలల హక్కుల పరిరక్షణ మరియు కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ "" అనే అంశం మీద జిల్లాలో గల ప్రభుత్వ / ప్రయివేటు / వొకేషనల్ కోర్సులు నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు అబ్దుల్ కలామ్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళిలు అర్పించారు . ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు మరియు యువత దురలవాట్లు,చెడు స్నేహాలు ,మత్తు పదార్థాలు ,మాదక ద్రవ్యాలు,ఆల్కహాల్ ఎక్కువగా తీసు కొని అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడుతున్న ట్లు కమిషన్ కు నివేదికలు అందుతున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో బాలల హక్కుల కమిషన్ వారు ప్రత్యేక దృష్టి సారించి జిల్లా స్థాయి నుండి బాలలతో పనిచేస్తున్న సంబంధిత అధికారులు సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణ కోసం సమీక్షలు,అవగాహనా సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారని తెలిపారు.కళాశాలల్లో,వసతి గృహాల్లో ప్రిన్సిపల్స్ మరియు సంబంధిత అధికారులు అందరూ ప్రహరీ క్లబ్ లు ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయడానికి నిరంతరం కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. బాలికలు ఉన్న పాఠశాలల్లో వసతి కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మొబైల్ ఫోన్ వాడకం పై నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని, అనుమతి లేని ఇతరులను కేంద్రములోకి అనుమతి ఇవ్వరాదని తెలిపారు.

ప్రయివేటు కళాశాలలు నుండి ప్రిన్సిపల్స్,యాజమాన్య సిబ్బంది తక్కువ మంది సమీక్షకు హాజరు కావడం వలన చైర్మన్ అప్పారావు అసహనం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు జీ.హిమబిందు, ఇంటర్ మీడియేట్ బోర్డు ప్రాంతీయ అధికారి మజ్జి ఆదినారాయణ, మిషన్ వాత్సల్య సిబ్బంది రామకోటి శిశు గృహ మేనేజర్ త్రివేణి మరియు చైల్డ్ లైన్ సిబ్బంది మీనా ,గౌరీ ,అరుణ్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్. దామోదరరావు తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ఆసుపత్రిని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ తనిఖీచేసారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గూర్చి ప్రజలను అడిగి తెలుసు కున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను తనిఖీచేయడమైనదని రెండవ అదనపు జిల్లా జడ్జి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వెద్యసేవలు అందించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు ఎన్.శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంటు డా. వి. వాగ్దేవి, మెడికల్ అధికారి డా. శ్యామల, సివిల్ సర్జన్ రవికుమార్, డాక్టర్లు, న్యాయవాదులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్ పి ఎస్. వి. మాధవరెడ్డి ని మర్యాదపురకంగా కలిసిన డైరెక్టర్ ప్రకాష్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం లో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి ఐపీఎస్ కి పూల మొక్కతో ఐఆర్పి డబ్ల్యూ ఏ డైరెక్టర్ పి ప్రకాష్ అభినందించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా, మంచి వ్యక్తిత్వం కలిగి కి సమాజంలో ఉన్న స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు ఆ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు, అంతేకాకుండా నేటి యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి వారు నైపుణ్యం తగ్గట్టు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నైపుణ్య శిక్షణ సంస్థలు, నెహ్రూ యువ కేంద్రం , జిల్లా యువజన సర్వీసులు శాఖ స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నేటి యువత మత్తు పదార్థాలకు మద్యంకు బానిస కాకుండా మంచి నడవడిక కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పిడబ్ల్యూఏ డైరెక్టర్ ప్రకాష్,గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక రాయపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాల లో పచ్చదనంపరిశుభ్రత పై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. శిక్ష సప్తహ( విద్యావారోత్సవాలు) లో భాగం గా 6 వ రోజు జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పచ్చదనం పరిశుభ్రత గూర్చి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో పరిసరాలను శుభ్రం చేయడం,మొక్కలు నాటడం ఆర్గానిక్ ఫార్మ్ ఏర్పాటు చేయడం జరిగింది.చివరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయంతి రాధా కుమారి పాఠశాల విద్యార్థులతో ఎకో క్లబ్ ను ఏర్పాటు చేసారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మండల తహసీల్దార్ గా పి రామారావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండల తహసీల్దార్ గా పైలా రామారావు నియమితులయ్యారు. ఇంతవరకు ఇక్కడ తహసీల్దారు గా పనిచేసిన గోవింద్ విజయనగరం జిల్లా పూసపాటిరేగ కు బదలీ అయ్యారు. అయన భీమిలి లో సుమారు 6 నెలల పాటు తహసీల్దారుగా విధులు నిర్వర్తించారు. కాగా నూతనం గా బదలీ పై భీమిలి వచ్చిన రామారావు కలెక్టర్ కార్యాలయం లో 'ఈ ' విభాగం లో పనిచేసారు. శనివారం బాధ్యతలను స్వీకరించిన తహసీల్దార్ ను గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

# పాదాల్లో వాపు ఉంటే హైబీపి ఉన్నట్లేనా



ఈ కారణంగా త్వరగా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. హైబీపి లక్షణాలను పట్టించుకోకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. స్ట్రోక్స్, గుండెపోటు వంటి ప్రాణాంతక సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి కొన్ని విషయాలు తెలుసుకుని తీరాల్సిందే.

**పాదాల్లో వాపు..** హైబీపి కారణాంగా గుండె ఎక్కువ పని చేయాల్సి ఉంటుంది. ఎక్కువకాలం ఇలానే ఉంటే గుండె కండరాలు మందంగా అవుతాయి.రక్తసరఫరా కూడా తగ్గుతుంది. ఇది చివరికి మీ చీలమండలంలో ద్రవం ఏర్పడడానికి దారి తీస్తుంది. దీని వల్ల వాపు వస్తుంది.

మీ కాళ్ళను పైకి లేపి కూర్చోవడం వల్ల మీ రక్తం మరింత స్వేచ్ఛగా ప్రవహిస్తుంది. వాపును తగ్గించడంలో సాయపడుతుంది. అయినప్పటికీ, వాపు అనేది ఓ పెద్ద సమస్య లక్షణంగా చెప్పుకోవచ్చు. హైపర్ టెన్షన్ వాపు తాత్కాలిక పరిష్కారాల ద్వారా పరిష్కారమవ్వదు. కాబట్టి సరైన ట్రీట్‌మెంట్ అవసరం.

**రాత్రుళ్ళు టాయిలెట్..** ఇటీవలి అధ్యయనం నోక్టురియా( రాత్రి సమయంలో మూత్ర విసర్జన)ని పరిశీలించింది. రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి అధిక ఉప్పు తీసుకోవడం, హైబీపితో ముడిపడి ఉందని నిపుణులు చెబుతున్నారు. మూత్రవిసర్జన చేయడానికి రాత్రుళ్ళు లేవడం వల్ల రక్తపోటు వచ్చే అవకాశం 40 శాతం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

రాత్రుళ్ల నోక్టురియా సంఘటనల సంఖ్య పెరగడంతో హైబీపి ప్రమాదం గణనీయంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**లైంగిక సమస్యలు..** హైబీపి రక్తనాళాల పొరను దెబ్బతీస్తుంది. ఇది ధమనులను గట్టి పడేలా, ఇరుకైనదిగా చేస్తుంది. దీనినే అథెరోస్క్లెరోసిస్ అంటారు. ఇది శరీరంలో రక్తప్రసరణను తగ్గిస్తుంది. ఇది పురుషాంగంపై కూడా ప్రభావం చూపిస్తుంది. దీని వల్ల కొంతమంది పురుషులు అంగస్తంభన సమస్యలు ఎదుర్కొంటున్నారు. హైబీపి స్కలన సమయంలో సమస్యను తీసుకొస్తుంది. లైంగిక కోరికలను తగ్గిస్తుంది. పురుషులు లైంగిక సమస్యలు ఎదుర్కొంటే వైద్యులును కలవడం మంచిది.

అధిక రక్తపోటుని తగ్గించేందుకు అవసరమైన మందులు తీసుకుంటారు. అయితే, వీటివల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు.

**బీపి లక్షణాలు..** బీపి ఎక్కువగా ఉంటే కనిపించే కొన్ని లక్షణాలని చూద్దాం.

ఛాతీలో నొప్పి, తలతిరగడం, తలనొప్పి, మసకగా కనిపించడం, ముక్కునుండి రక్తం కారటం, శ్వాస సమస్యలు.

ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు కచ్చితంగా వైద్యులను కలిసి చెక్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వారి సలహా మేరకు మెడిసిన్ వాడడం మంచిదని జాగ్రత్తలు తీసుకోవడం మరవొద్దని సూచిస్తున్నారు.

**ఏమేం జాగ్రత్తలు..** డాక్టర్స్ సూచించిన మందులు వాడడంతో పాటు, మీ బీపి ని కంట్రోల్ చేసేందుకు మంచి లైఫ్‌స్టైల్‌ని పాటించాలి. అధికబరువు, ఊబకాయాన్ని తగ్గించాలి. పొత్తికడుపు చుట్టూ ఉన్న బెల్లిని తగ్గించుకునేందుకు క్రమం తప్పకుండా వర్కౌట్ చేయండి. రోజంతా చురుగ్గా ఉండేలా చూసుకోండి. ఆరోగ్యకరమైన, సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోండి. ఉప్పు వాడకాన్ని తగ్గించండి. మద్యపానాన్ని తగ్గించండి. ఒత్తిడిని దూరం చేసే ప్రయత్నం చేయండి.క్రమం తప్పకుండా బీపి లెవల్స్ చెక్ చేయించుకోవడం మంచిది.

# షుగర్ ఉన్నవారు వారం రోజులు ఇలా తింటే మంచిది

షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారికి నీరు మంచిది. నీరు మీ రోజువారి డైట్‌లో చాలా ముఖ్యం. ప్రతిరోజూ 3 నుంచి 4 లీటర్ల నీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. దాంతో పాటు నానబెట్టిన మెంతులు, మెంతి గింజలతో రోజూను ప్రారంభించడం మంచిది. వాల్‌నట్స్, బాదం పప్పులు కూడా ఉదయాన్నే తినడం మం చిది. అదే విధంగా 7 డేస్ డైట్ ప్లాన్‌లో మంచి రిజల్ట్ చూసేందుకు గ్రీన్ టీ తీసుకోండి. మీ చక్కెర స్థాయిని నియం త్రించడంలో మీకు సాయపడే పోషకా హార నిపుణులు నిక్కీ సాగర్ రూపొం దించి 7 డేస్ట్ డైట్ ప్లాన్ ఇక్కడ ఉంది.

**సోమవారం..**

**బ్రేక్‌ఫాస్ట్** : బాదం, వాల్‌నట్స్‌తో పాటు ఓట్‌మీల్. లో ఫ్యాట్ మిల్క్ వాడడం చాలా మంచిది. ఓట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్‌ని దూరం చేయడంలో ఇది బాగా సాయపడుతుంది.

**లంచ్** : 1 రోటీ, కప్పు బ్రౌన్ రైస్. ఓ కప్పు చికెన్ లేదా పనీర్, ఓ గిన్నె పెరుగు తీసుకోవచ్చు.

**స్నాక్స్** : ఓ యాపిల్, బెర్రీలతో పాటు చెర్రీలు కలిసిన ఫ్రూట్ బౌల్.

**రాత్రి భోజనం** : 1 లేదా 2 రోటీలతో పాటు ఓ కప్పు పప్పు, కాలీఫ్లవర్స్, పుట్టగొడుగులు, బ్రోకలీ వీటితో నచ్చిన కూరగాయలను సాటెడ్ చేసి ఓ కప్పు వరకూ తీసుకోవచ్చు.

**మంగళవారం :**

**బ్రేక్‌ఫాస్ట్** : ఎగ్ ఫ్రై లేదా 2 గుడ్ల తెల్లసొనతో గోధుమ రొట్టె, ఆరెంజ్, జామ పండ్లు తీసుకోవచ్చు.

**లంచ్** : ఓ కప్పు బ్రౌన్ రైస్ లేదా 1 చపాతీతో పాటు ఫిష్ ఫ్రై లేదా వెజిటేబుల్ ఫ్రైతో పాటు పెరుగు.

**స్నాక్స్** : ఓ కప్పు మొలకలు లేదా ఉడికించిన మొక్కజొన్న

**రాత్రి డిన్నర్** : 1 లేదా 2 చపాతీలు, కప్పు పప్పు, వెజిటేబుల్ సలాడ్ ఓ కప్పు

**బుధవారం :**

ఓ కప్పు పోహా లేదా బేసన్ కా చీల లేదా సూచీ చీలా, ఓ ఆమ్లెట్, బ్రెడ్ టోస్ట్ కూడా మంచి ఛాయిస్. ఓ ఆరెంజ్.

**లంచ్** : చికెన్, పన్నీర్‌తో కప్పు బ్రౌన్ రైస్, ఓ కప్పు పెరుగు.

**స్నాక్స్** : కొన్ని డేట్స్, రోస్టెడ్ నట్స్, మఖానా తీసుకోవచ్చు.

**డిన్నర్** : హెూల్ గ్రెయిన్ పాస్తా, కొన్ని టోస్ట్ గ్రీన్ వెజిటేబుల్స్.

**గురువారం :**

**బ్రేక్‌ఫాస్ట్** : ఆరెంజ్ లేదా జామపండుతో వెజిటేబుల్ స్టఫ్డ్ పరాఠా

**లంచ్** : బచ్చలి కూర లేదా ఎగ్ కర్రీతో రైస్.

**స్నాక్స్** : వెజిటేబుల్ సూప్ లేదా చికెన్ కొత్తిమీర సూప్

**డిన్నర్** : ఓ కప్పు క్వినోవా, ఓ కప్పు పప్పు.

**శుక్రవారం ..**

**బ్రేక్ ఫాస్ట్** : బ్రౌన్ బ్రెడ్ శాండ్‌విచ్, యాపిల్, ఎగ్ పోచ్.



**లంచ్** : అన్నం లేదా 1 చపాతీలో చికెన్ స్టూ, పెరుగు

**స్నాక్** : మఖానా ఫ్రై, సూప్

**డిన్నర్** : ఉడికించిన కూరగాయలు, సాటెడ్ మష్రూమ్‌తో చపాతీ.

**శనివారం ..**

**బ్రేక్‌ఫాస్ట్** : తాజా ఆరెంజ్ జ్యూస్‌తో ఉప్మా, పోహా లేదా ఇడ్లీ.

**లంచ్** : వెజిటేబుల్ సలాడ్‌తో పాటు ఫిష్‌ఫ్రై లేదా ఎగ్ కర్రీతో అన్నం లేదా చపాతీ.

**స్నాక్స్** : ఎక్కువ ప్రోటీన్ పనీర్ కట్‌లెట్స్, మొక్కజొన్న, శనగలతో మసాలా చాట్.

**డిన్నర్** : పరాఠా, శనగల మసాలా.

**ఆదివారం..**

**బ్రేక్‌ఫాస్ట్** : తాజా పండ్ల రసంతో పాటు ప్లెయిన్ దోశ లేదా మూంగ్ చీలా లేదా దాలియా.


**లంచ్** : దాల్ మఖానీతో అన్నం లేదా చపాతీ మరియు కప్పు సలాడ్.

**స్నాక్స్** : కాకర, అరటి చిప్స్

**డిన్నర్** : వెజిటేబుల్ పులావ్ లేదా ఎగ్ పులావ్

ఈ 7 రోజుల హెల్దీ ఫుడ్‌తో మీ డయాబెటిక్ మీల్ ప్లాన్‌ని ప్రారంభించండి.

# కిడ్నీ సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తాగవచ్చా?



నిమ్మకాయ మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది, ఇది కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది, ఇది సరైన ఎముక సాంద్రతను నిర్వహించడానికి ముఖ్యమైనది. నిమ్మ నీరు ఒక రిఫ్రెష్ డ్రింక్. అందుకే లెమన్ డ్రింక్‌ని చాలా మంది ఇష్టపడతారు. కిడ్నీ రోగులు ఏమి తినాలి, త్రాగాలి మరియు దూరంగా ఉండాలి అనే విషయంలో చాలా గందరగోళం ఉంది.

అందువల్ల, వారు చాలా పానీయాలకు దూరంగా ఉండాలి. చాలా మంది తాగే లెమన్ వాటర్ తమకు మంచిదా అని కిడ్నీ పేషెంట్లు ఆశ్చర్యపోవచ్చు. కిడ్నీ రోగులకు నిమ్మరసం మంచిదా? ఇది చెడ్డదా అనే దాని గురించి మీరు ఈ కథనంలో తెలుసుకోవచ్చు.

మూత్రపిండాల వ్యాధికి నిమ్మరసం మంచిదా? రక్తం నుండి విషాన్ని మరియు వ్యర్థాలను తొలగించడానికి మన మూత్రపిండాలు బాధ్యత వహిస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని, క్రియేటినిన్ మరియు యూరిక్ యాసిడ్ వంటి రసాయనాల స్థాయిలను నిర్వహించడంలో మూత్రపిండాలు పాత్ర పోషిస్తాయి.

ప్రమాదకరమైన సమస్యలకు దారి తీస్తుంది మీ మూత్రపిండాలు మీ రక్తాన్ని ఫిల్టర్ చేయలేకపోవడాన్ని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అంటారు. అంటే రక్తంలో విషపదార్థాలు, వ్యర్థ పదార్థాలు కలిసిపోతాయన్నమాట. ఇది స్ట్రోక్స్ మరియు గుండె జబ్బులు వంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

నిమ్మ నీరు విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మరియు సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉండే లెమన్ వాటర్ తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారు సురక్షితంగా ఉంటారు.

నిమ్మరసం నీరు క్రియేటినిన్ తగ్గించ డంలో సహాయపడు తుందా? లెమన్ వాటర్ తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలను తగ్గించడంలో తక్కువ ప్రభావం ఉంటుంది. కానీ అది దాని అభివృద్ధికి దోహదపడదు. క్రియాటినిన్ వ్యర్థ రసాయనం. ఇది మన కండరాలపై అరిగిపోయిన ఫలితం. ఒక వ్యక్తికి ఎంత ఎక్కువ కండరాలు ఉంటే రక్తంలో అంత క్రియేటినిన్ ఉంటుంది.

క్రియేటిన్ స్థాయిలు మూత్రపిండాల ద్వారా విసర్జించే క్రియాటినిన్ మొత్తాన్ని క్రియాటినిన్ క్లియరెన్స్ అంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిలో, క్రియేటినిన్ స్త్రీలకు నిమిషానికి 95ml మరియు పురుషులకు నిమిషానికి 120ml. క్రియేటినిన్ క్లియరెన్స్ వయస్సు, పరిమా ణం మరియు మూత్రపిండాల పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. నిమ్మరసం తీసుకోవడం వల్ల క్రియాటినిన్ స్థాయిలు పెరగవు లేదా తగ్గవు.

నిమ్మరసం తాగడం వల్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్నవారి పరిస్థితి మరింత దిగజారదు. అధికంగా తీసుకుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఎక్కువ నిమ్మరసం నీరు వికారం, విరేచనాలు మరియు వాంతులు కలిగిస్తుంది. ఇది మూత్రవిసర్జనగా కూడా పనిచేస్తుంది, అంటే ఇది శరీరంలోని ద్రవాల విసర్జనను పెంచుతుంది, దీని ఫలితంగా తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది.

లెమన్ వాటర్ తాగడానికి సరైన సమయం ఎప్పుడూ ఉండదు. ఇది శరీరంలో ఆల్కలీన్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ఉదయాన్నే నిమ్మరసం తాగడం మంచిది. మీరు ప్రశాంతమైన నిద్ర తర్వాత మేల్కొన్న పుడు, మీ శరీరం అన్ని విషపదార్థాలను బయటకు పంపుతుంది మరియు pH సమతుల్యతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

ఆరోగ్యకరమైన మూత్రపిండాల పనితీరు నిమ్మరసంలో అల్లం, తేనె కలిపి తాగాలి. పానీయంలోని యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ మైక్రోబయాల్ కంటెంట్ మూత్రపిండాల ఆరోగ్యకరమైన పనితీరుకు మద్దతు ఇస్తుంది.

# విటమిన్-ఈ వల్ల ప్రయోజనాలు తెలుసుకుంటే వదిలిపెట్టరు

విటమిన్లు, ఖనిజాలు మరియు బొటానికల్స్ చర్మాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా మార్చే మాయిశ్చరైజింగ్ పవర్‌హౌస్‌లుగా భావిస్తారు. ఆ జాబితాలో విటమిన్-ఈ కూడా ఒకటి. కొంత మంది దీనిని సప్లిమెంట్‌గా కూడా తీసుకుంటారు. అయితే చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ నిజంగా ప్రయోజనకరమేనా..? చర్మ సంరక్షణలో విటమిన్-ఈ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందా..? చర్మం పొడిబారడం, ముడతలకు చికిత్సగా చక్కగా పని చేస్తుంది.

విటమిన్-ఈ అంటే ఏమిటి? ఎలా సాయపడుతుంది? విటమిన్-ఈ అనేది కొవ్వులో కరిగే విటమిన్. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మీ శరీరం అంతటా కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయ పడుతుంది. ఇది స్కిన్ ఆయిల్ లో లభిస్తుంది. ఇది మీ చర్మంలో తేమను ఉంచడానికి సహజమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. కాబట్టి ముఖం వంటి జిడ్డు గల చర్మ ఉపరితలాలు, విటమిన్-ఈ ని ఎక్కువ మొత్తంలో కలిగి ఉంటాయి. మరియు జిడ్డు చర్మం ఉన్న వారిలో సెబమ్(స్కిన్ ఆయిల్) ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది.

విటమిన్-ఈ స్థాయిలతో పాటు సెబమ్ సహజంగా వయస్సుతో తగ్గుతుంది. విటమిన్-ఈ కూడా అతినీలలోహిత కాంతి మూలాల ద్వారా క్షీణిస్తుంది: సూర్యకాంతి చర్మశు ద్ధి పడకలు కొన్ని ఫ్లోరోసెంట్, హాలోజన్ మరియు ప్రకాశించే లైట్ బల్బుల్లో విటమిన్-ఈ ఉంటుంది.

విటమిన్-ఈ చర్మానికి ఎలా ఉపయోగపడుతుంది? విటమిన్-ఈ అనేది గొప్ప మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. కానీ ఇది ప్రత్యక్ష ఔషధ పాత్రను కలిగి ఉంటే చాలా అధ్యయనాలలో అస్పష్టంగా ఉంది. దాని ప్రభావాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. ఇది సాధారణ చర్మం వృద్ధాప్యం మరియు తేమ లేకపోవడంతో కొంచెం సహాయపడటం మినహా ఏదైనా నిర్దిష్ట చర్మ పరిస్థితికి చికిత్స చేయదు.

మాయిశ్చరైజర్లలో, విటమిన్-ఈ: చర్మం తేమ కోల్పోకుండా ఆపుతుంది. కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

అలాగే విటమిన్-ఈ యూవీ కిరణాలను గ్రహిస్తుంది. వాటి తీవ్రతను తగ్గిస్తుంది. సూర్య రశ్మి వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గిస్తుంది. వాపు. ఎర్రబడటం. గట్టిపడటం ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ.. విటమిన్-ఈ ను సన్ స్క్రీన్ ఆయిల్ కు ప్రత్యామ్నాయంగా చూడవద్దని వైద్యులు చెబుతున్నారు. రెండు రకాల UV కాంతి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అతినీలలోహిత A (UVA) మరియు అతినీలలోహిత B (UVB). విటమిన్-ఈ కొంత UVB కాంతిని గ్రహించగలదు, కానీ అన్నింటినీ కాదు. అదనంగా, విటమిన్-ఈ UVA కాంతికి వ్యతిరేకంగా రక్షించదు. ఇది సన్ బర్న్ మరియు చర్మ క్యాన్సర్ కు దారి తీస్తుంది. అనేక అధ్యయనాలు విటమిన్-ఈ చర్మ క్యాన్సర్‌లను నిరోధించదు. చికిత్స చేయడంలో సహాయపడదని నిరూపించాయి. కాబట్టి, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్‌ను అప్లై చేసే మీ దినచర్యను కొనసాగించడం చాలా ముఖ్యం.

చర్మ ఆరోగ్యానికి విటమిన్-ఈ ఎలా ఉపయోగించాలి? మీ చర్మాన్ని రక్షించుకోవడానికి మీరు విటమిన్-ఈ ని ఉపయోగించే అనేక మార్గాలు ఉన్నాయి. చర్మంపై స్వచ్ఛమైన




విటమిన్ ఇ నూనెను రుద్దండి. పొడి, ఫ్లాకీ స్కిన్ ఉన్న వారు విటమిన్-ఈ ని ఉపయోగించడం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఎందుకంటే ఇది తేమను పెంచుతుంది. కానీ మీరు జిడ్డుగల, మొటిమలకు గురయ్యే చర్మం కలిగి ఉంటే, మీకు అదనపు విటమిన్-ఈ అవసరం లేదు. మీ సెబమ్ ఉత్పత్తిలో మీరు తగినంతగా పొందుతారు. సమయోచిత విటమిన్-ఈ నూనె ఉపరితలంలోకి చొచ్చుకుపోతుంది. చర్మం యొక్క ఎగువ మరియు మధ్య పొరలను రక్షిస్తుంది. తమ చర్మం తక్కువ పొడిగా మరియు దురదగా ఉండటానికి అవసరమైన వ్యక్తుల కోసం, విటమిన్-ఈ మంచి పని చేస్తుంది.

విటమిన్ ఇ ఉన్న ఉత్పత్తిని ఉపయోగించండి విటమిన్-ఈ కలిగి ఉన్న మాయిశ్చరైజర్ ను ఉపయోగిం చడం వల్ల చర్మ కణాలను చెక్కుచెదరకుండా ఉంచుతుంది. ఇది ఇతర పదార్థాలను చర్మంలోకి చొచ్చుకు పోకుండా మరియు చికాకు కలిగించకుండా నిరోధిస్తుంది. దీన్ని మీ చర్మ సంరక్షణ దినచర్యలో చేర్చడానికి విటమిన్-ఈ. లేబుల్‌లను కలిగి ఉన్న ఉత్పత్తుల కోసం చూడండి. వీటిని సాధారణంగా టోకోఫెరోల్ లేదా టోకోట్రినాల్‌గా జాబితా చేయండి. 0.1% తక్కువగా ఉండే మాయిశ్చరైజర్లు చర్మంలో విటమిన్ ఇ స్థాయిలను మెరుగుపరుస్తాయి. విటమిన్ సి మరియు ఇ రెండింటినీ కలిగి ఉన్న ఉత్పత్తులు మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు కలిసి మెరుగ్గా పనిచేస్తాయి.

విటమిన్-ఈని తీసుకోండి మీరు మీ ఆహారంలో తగినంత విటమిన్-ఈని పొందాలి. ఆహారం ద్వారా విటమిన్-ఈ పొందలేనప్పుడు దానిని సప్లిమెంట్ ద్వారా కూడా పొందవచ్చు. అంతర్గత యాంటీ ఆక్సిడెంట్లు సూర్యరశ్మి వంటి బాహ్య బెదిరింపుల నుండి మమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

విటమిన్-ఈ అధికంగా ఉండే ఆహారాలు: పొద్దుతిరుగుడు విత్తనాలు, నూనె. గింజలు. మొక్కజొన్న నూనె. పాలకూర. బ్రోకలీ. కివి. మామిడి.

# వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా, ?

ధృఢమైన, నిగనిగలాడే కేశాలు ఉండాలనేది ప్రతి అమ్మాయి కోరిక. ఎందుకంటే అందమైన కేశాలు అమ్మాయి అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. కానీ వర్షాకాలంలో కేశాల సంరక్షణ ఎలా అనేది సమస్యగా మారుతుంటుంది. ఈ క్రమంలో మీ కోసం కొన్ని టిప్స్..

అమ్మాయిలకు అందం పెంచేది అందమైన కేశాలే. కానీ వర్షాకాలంలో తరచూ కేశాలకు సంబంధించిన సమస్యలు ఎదురౌతుంటాయి. జుట్టు రాలడం, డ్రైగా ఉండటం, నిర్జీవంగా ఉండటం వంటివి ప్రధాన సమస్యలు. జుట్టు ఆరోగ్యంగా లేనప్పుడే ఇలాంటి సమస్యలు కన్పిస్తాయి. ఆధునిక బిజీ ప్రపంచంలో జీవనశైలి, దుమ్ము, ధూళికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల జుట్టుకు సంబంధించిన ఈ సమస్యలు తలెత్తుతుంటాయి.

కేశాలకు సంబంధించి ప్రధాన సమస్య నిర్జీవంగా ఉండటం. కేశాల్ని హైడ్రేట్‌గా ఉంచేందుకు కొబ్బరి నూనె తప్పకుండా రాయాలి. రాత్రంతా జుట్టుకు కొబ్బరి నూనె పట్టించి..ఉదయం మైల్డ్ షాంపూతో స్నానం చేస్తే మంచి ఫలితాలుంటాయి. ఇలా చేయడం వల్ల హెయిర్ ఫాలిక్యుల్స్ ఆరోగ్యంగా ఉంటాయి. ఫలితంగా కేశాలు దట్టంగా పటిష్టంగా ఉంటాయి.

**ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్మింగ్**

కేశాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి మూడు నెలలకోసారి ట్రిమ్ చేయాలి. దీనికోసం స్ప్లిట్ ఎండ్స్ కట్ చేస్తుంటే మరింత బలంగా మారతాయి. తరచూ హెయిర్ ట్రిమ్మింగ్ చేయడం వల్ల కేశాల వాల్యూమ్ పెరుగుతుంది. బయటకు వెళ్లేటప్పుడు ఎండ, వాన, వేడికి ఎక్స్‌పోజ్ కాకుండా కేశాల్ని కవర్ చేసుకోవాలి.



స్టాల్, క్యాప్ లేదా టవల్‌తో కవర్ చేయవచ్చు. ముఖ్యంగా ఎండకు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. సీజన్ ఏదైనా సరే..షాంపూ వాడిన తరువాతే కండీషనర్ వాడాలనేది గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వల్ల కేశాల్లో డ్రైనెస్ తగ్గి..హైడ్రేట్‌గా ఉంటాయి.

# రెడ్ బుక్ అంటే ఉలికిపాటు ఎందుకు జగన్?



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైయస్ జగన్మోహన్ రెడ్డి రెడ్ బుక్ అంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని డివిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైతే తప్పులు చేశారో, ఎవరైతే ప్రజల హక్కులకు భంగం కలిగించారో అటువంటి వారి పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయన్నారు. తప్పులు చేసిన వారికి, ప్రజల హక్కులకు భంగం కలిగించిన వారికి ఖచ్చితంగా చట్ట ప్రకారం శిక్ష పడుతుంది అనిమంత్రి నారా లోకేష్ అనేకసార్లు చెప్పారన్నారు. మరో వైపు తామేదో తప్పు చేసినట్టుగా.. తమ పేర్లు రెడ్ బుక్ లో ఉన్నాయన్నట్టుగా అటు జగన్మోహన్ రెడ్డి గాని, ఇటు 'కోడిగుడ్ల' శాఖ మాజీ మంత్రి అమర్ తదితరులు గాని ఎందుకు వణికి పోతున్నారని రామ్ ప్రశ్నించారు. ఒకవేళ ఏ తప్పు చేయకపోతే జగన్ అండ్ కో ఎందుకు భయపడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

**ఢిల్లీకి వెళ్లి ఏం సాధించావు జగన్..?**

దేశ రాజధానిలో రాష్ట్రం పరువు తీయడం తప్ప వైయస్ జగన్ చేసింది ఏమీ లేదని రామ్ అన్నారు. రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని, హోమ్ మంత్రిని కలుస్తామని ప్రగల్భాలు పలికిన జగన్ చివరకు ఫోటో ఎగ్జిబిషన్ పేరుతో మమ అనిపించారన్నారు. జగన్ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కు పార్లమెంట్లో ప్రధాన ప్రతి పక్షమైన కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో లేని సమాజ్ వాదీ పార్టీ తరఫునుంచి, శివసేన నుంచి మొక్కుబడిగా..తప్పదు అన్నట్టుగా, అది కూడా అనేకసార్లు బతిమాలించుకున్న తర్వాత.. ఒక్కొక్కరు హాజరయ్యారన్నారు. దేశ రాజధాని లో జగన్ స్థాయి ఆ విధంగా 'వెలిగి' పోతోందన్నారు. పోనీ ఆ 36 మంది వివరాలకు చెప్పావా అంటే.. అది కూడా లేదన్నారు. నిజంగా జగన్ కు చిత్త శుద్ధి ఉంటే ప్రాణాలు కోల్పోయారని చెబుతున్న ఆ 36 బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలన్నారు. ఇదిలా ఉండగా అసెంబ్లీకి రాకుండా శ్వేత పత్రాలపై ఎక్కడో మాట్లాడితే ఉపయోగం ఏముంటుందని.. అందుకే అసెంబ్లీకి వచ్చి సమాధానం చెబితే ప్రజలందరూ జగన్ చెప్పే మాటలను విశ్వసిస్తారన్నారు. నిజంగా జగన్ కు దమ్ముంటే .. శాసనసభకు వచ్చి వాస్తవాలను .. ప్రకటించాలన్నారు. పనిలో పనిగా.." మేము అధికారంలో ఉన్నప్పుడు సొంత బాబాయ్ ని ఎవరు చంపారో గుర్తించలేకపోయాం.. మా బాబాయ్ హంతకులను గుర్తించండి " అంటూ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ఎద్దేవా చేశారు.

**వికలాంగ పింఛన్లపై విచారణ జరిపించాలి**

వికలాంగుల పింఛన్ల పేరుతో వైసిపి ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. వైకల్యం ఉందంటూ అనేక మంది వైసీపీ నాయకులు తమకు నచ్చిన వారికి వికలాంగ పింఛన్లు మంజూరయ్యే విధంగా వైద్యులతో తప్పుడు సర్టిఫికెట్లను ఇప్పించారన్నారు. ఈ నేపథ్యంలోనే వికలాంగ పెంఛన్ల ను తాత్కాలికంగా నిలిపివేసి.. పూర్తిస్థాయి విచారణ జరిపించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒక వేళ సంబంధిత వైద్యులు ఇచ్చిన సర్టిఫికెట్లు తప్పు అని తెలితే ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. ఎందుకంటే ఇప్పుడు ఈ ప్రభుత్వం 3000 రూపాయల నుంచి 6000 రూపాయలు పెంచింది కాబట్టి అదేవిధంగా సదరు వైద్యుడిపై మెడికల్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ఏది ఏమైనప్పటికీ నిజమైన వికలాంగులకు న్యాయం చేయడమే తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, విశాఖపట్నం బిజెపి సభ్యులు జి.సత్యనారాయణమూర్తి, మెరుగు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా ఉచితమే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇసుక సరఫరా ఉచితమేనని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక సరఫరా ఉచితమే అని, ఇసుక తవ్వి తీయుటకు, ఇతర నిర్వహణకు, రవాణాకు జరిగే ఖర్చులను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. ఇతర ఖర్చులు ఏమి ఉండదని, దానిని అధికారులు పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. స్థానికంగా ఉండే చిన్న రీచ్ లకు మార్గదర్శకాలు రావలసి ఉందని, అటువంటి చోట్ల జేసిబీలు వినియోగించారాదని ఆయన స్పష్టం చేశారు. ఇసుక రీచ్ ల వద్ద తాగు నీటి వసతులు, ఇతర మౌలిక వసతులు దెబ్బతినరాదని ఆయన అన్నారు. ఒడిషా అనుమతులతో ఆంధ్రా ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటిని పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా అనుమతులు లేని రీచ్ లలో తవ్వకాలు జరగరాదని అన్నారు. అనుమతులు లేని చోట్ల చేస్తే భారీ అపరాధ రుసుములు విధించడం జరుగుతుందని, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇసుక సరఫరా పక్కాగా జరగాలని, ప్రతి అంశానికి రికార్డులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రీచ్ లు నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాకు అవసరమగు ఇసుక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని ఆయన ఆదేశించారు. వంశధార నదీ తీరంలో కొత్త ఇసుక రీచ్ ల లభ్యతను గుర్తించాలని ఆయన సూచించారు. భామిని మండలం కాట్రగడ వద్ద అనుమతుల మేరకు ఇసుక వెలికి తీసి 10 రోజుల్లో కార్యకలాపాలు మొదలు పెట్టాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్ణయించింది. నేరేడి, పసుపూడి వద్ద ఇసుక రీచ్ లను ప్రారంభించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని కూడా నిర్ణయించింది. జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 43 ప్రకారం జూలై 8వ తేదీ నుండి ఉచిత ఇసుక విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. కిలోమీటర్ల దూరం మేర రవాణా చార్జీలు విధించడం జరుగుతుందని, దీనిని ఖరారు చేయడం జరుగుతోందని అన్నారు.

పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకట రమణ, జిల్లా గనుల శాఖ అధికారి కె శ్రీనివాస రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి ఎం శశి కుమార్ , జిల్లా భూగర్భ జలాలు శాఖ అధికారి ఎ రాజశేఖర రెడ్డి, వంశధార ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో పెరుగుతున్న కేసులనేపథ్యం లో హెపటైటిస్ ఏ వ్యాక్సినేషన్ వేయించటం అవసరం : డాక్టర్ సిహెచ్ ఫణికృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెపటైటిస్ ఏ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో, విశాఖపట్నంలోని ఆరోగ్య అధికారులు ఈ వ్యాధి గురించి అత్యవసరంగా అవగాహన పెంచడానికి మరియు కీలకమైన నివారణచర్యగా టీకాలను వేయించుకోవటాన్ని ప్రోత్సహించడానికి తమ ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నారు. విశాఖపట్నం లోని ఒక హాస్పిటల్ నుండి ఇటీవల సేకరించిన డేటా ప్రకారం ప్రతిరోజూ 10-15 మంది రోగులు హెపటైటిస్ ఏ తో వస్తున్నారు. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలతో పాటుగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత తెలుపుతుంది.

హెపటైటిస్ ఏ, అత్యంత ప్రమాదకరమైన కాలేయ సంక్రమణ వ్యాధి. ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం ద్వారా వ్యాపిస్తుంది. వ్యక్తులు, ప్రత్యేకించి హాస్టళ్లలో నివసించేవారు లేదా తరచుగా బయట భోజనాలు చేసేవారు వైరస్ బారిన పడే అవకాశం ఉంది.

"సాధారణంగా హెపటైటిస్ ఏ 14 నుండి 28 రోజుల తరువాత బయటపడుతుంది, కామెర్లు, జ్వరం, అనారోగ్యం, ఆకలి లేకపోవటం, అతిసారం, వికారం, వాంతులు మరియు కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి," అని లివిశాఖపట్నం లోని శిశు వైద్యుడు మరియు వ్యాక్సిన్నిపుణులు డాక్టర్ సిహెచ్ ఫణికృష్ణ వివరించారు. "ఈ లక్షణాలు ముందస్తుగా వ్యాధిని గుర్తించడం మరియు తక్షణ వైద్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తాయి" అని వెల్లడించారు.

హెపటైటిస్ బారిన పడకుండా టీకాలు వేయడం, అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్యగా నిలుస్తుంది. ఈ టీకా, ఒకే షాట్‌లో ఇవ్వబడుతుంది, ఇది సురక్షితమైనది , అత్యంత ప్రభావవంతమైనది, వైరస్ నుండి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. సమాజంలో వ్యాధి భారాన్ని తగ్గించడానికి టీకా ప్రాముఖ్యతను ఆరోగ్య నిపుణులు నొక్కి చెప్పారు.

"హెపటైటిస్ ఏ వ్యాప్తిని నివారించడంలో కీలకమైన సాధనం, వ్యాక్సిన్ " అని డాక్టర్ సిహెచ్ ఫణికృష్ణ వెల్లడించారు. "పిల్లలందరికీ 12 నెలలో ఇవ్వబడుతుంది ఒకవేళ ఆ సమయంలో తగిన మోతాదు ఇవ్వని యెడల క్యాచ్-అప్ టీకా గురించి తల్లిదండ్రులు తమ శిశువైద్యుని సంప్రదించాలి.." అని అన్నారు.

టీకాలకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు పరిశుభ్రమైన పద్ధతులను అవలంబించడం ద్వారా, మనం మన పిల్లలు మరియు కమ్యూనిటీల ఆరోగ్యం కాపాడుకోవచ్చు.

# ప్రస్తుత పరిస్థితి

కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్...అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!! కొడుకు కు ముప్పై ఏళ్ల లోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది...ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి లిపెళ్లి కాని ప్రసాదులి లు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడం తో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రెజ్యూం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు...అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమెను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడం తో పెళ్ళి కొడుకులు క్యూ కడుతున్నారు...వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల పొలం ఉండాలి...హైదరాబాద్ లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి...అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి...పెద్ద వివాహ వేదిక లో వెయ్యి మందికి భోజనం పెట్టాలి... అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలి అన్న ప్రధాన డిమాండ్ల ను తలవొగ్గి పెళ్లి పీటల మీద కు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాల లోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక లిసహజీవన వ్యవస్థలి గా మారిపోతుందా అనే భయం విద్యాధికులు, సంప్రదాయ వాదులు పట్టుకుంది..ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం...మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు...కావాల్సిన కాస్మెటిక్స్...మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్ లోకి వెళ్లి పోతున్న అమ్మాయిలు...పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచం లో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాటలి జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ధ్యాస ఎందుకుంటుంది?.దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గురో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, "పెళ్లి చేసుకొని వాడి చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్" అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి మంచి వాడా చెడ్డవాడ అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో ఎర్నర్ కోసం వెతుకుతున్న ఈ తరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపునకు లోనవుతుంది...కులం చెడ్డ సుఖం దక్కాలనే పెద్దల మాట పెడచెవిన పెట్టి, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిష్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు - మనవరాళ్లు కావాలనుకునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి...2024 లో యువతుల పెళ్లి సందడి ముప్పై ఏళ్ళు దాటుతుంది అంటే అమ్మాయిల్లో పెళ్లి ద్యాస కన్నా సంపాదన ధ్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది...! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు...అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి...ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళ్ళు మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తండ్రులు మొదటి కా రణం కాగా పిల్లవాడు సెటిల్ కాలేదు...అని అబ్బాయి ఆదాయం పై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు కోటి ఆశలు తల్లి దండ్రులు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక...చిక్కి శల్యమైన పోరన్ని ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది?...ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి...ఆయన లా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు.... కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు! ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరళ్ళు ఎక్కువవుతున్నాయి... పెళ్లయిన ఆర్నేళ్ళకే వేరు కాపురం పెట్టి, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది...వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్ లో ఓల్డ్ ఏజ్ పేరంట్స్ ఉంటున్నారు...పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక...చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదన తో కుమిలి పోతున్నారు...ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో.... పేరెంట్స్ బాధ వర్ణనాతీతం...ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక వృద్ధ పక్షులు ఒకరికి ఒకరై ఓదార్చు కుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదురు చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు...సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది...! నాలుగు రోజులు పెద్ద కొడుకు...నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు - కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక....అటు పిల్లలు ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని భార్యభర్తలు ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు...! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ - ఆప్యాయతతో కోరుకుంటారు. చాలా సందర్భాలు వాళ్లకు అది దూరం అవుతుంది..

మన 'ఆధునిక సమాజంలో అత్త మామలు అడ్జెస్ట్ కాలేక పోతున్నారు...ఇదీ చాదస్తం అనే కన్నా ప్రేమ ఎక్కువవడం అంటే కరెక్ట్!

భారతదేశంలోని కొంతమంది కోడల్లు ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక సమస్యలు దీని వల్లే తలెత్తుతున్నాయి...అత్త పెత్తనం కోడలు సహించదు...తన కోడలు తన చెప్పు చేతల్లో ఉండాలని కోరుకుంటున్న తల్లి తన కూతురు మాత్రం స్వేచ్ఛ లేదు అని ఆరాట పడుతుంది...మహిళల్లో ఈ ద్వంద వైఖరి వల్లే కోడళ్ళు శాడిస్ట్ లుగా తయారవుతున్నారు...

అత్తమామలతో జీవించడం వాళ్లకు పెద్ద సవాళ్లు గా అనిపిస్తుంది.

ఈ తప్పుడు భావాలు అనాదిగా ఉంటూనే ఉన్నాయి..కోడలు బిడ్డ కాదు...అల్లుడు కొడుకు కాదు అనే మైండ్ సెట్ ఇంకా వందేళ్ల అయినా మారేట్టు లేదు! అత్తగారు - కోడలు మధ్య సంబంధం నిజానికి అందంగా ఉండాలి... కానీ తరచుగా వారి మధ్య ఘర్షణ వాతావరణం, ఆధిపత్య పోరాటం కొనసాగు తూనే ఉంటుంది..ఈ తప్పుడు భావాలు ఇద్దరి మధ్య మంచితనాన్ని నాశనం చేస్తున్నాయి. బహుశా, అత్తమామల జోక్యం, కొడుకు పై పెత్తనం వల్ల తాను స్వాతంత్ర్యం కొల్పో తున్నాననే అభద్రత భావం లో కోడలు ఉంటుంది. ఆ భయాలను ఆమె తల్లి దండ్రులు ఎక్కువ చేయడం వల్ల ఇంట్లో అశాంతి ఎక్కువవు తుంది. తన కుమార్తె తన అత్తమామలతో సుఖంగా జీవించాలని కోరుకునే తల్లి దండ్రులు ఉంటే ఇలాంటి అపశృతులు రావు...కూతురికి ఒక న్యాయం కోడలికి ఒక న్యాయం ఉండాలని కోరుకోవడం వల్లే ఈ అశాంతి!!

ఒక కోడలు మరియు ఆమె అత్తగారి మధ్య ఏర్పడే సమస్యలు 'పోటీ' పడుతుంటాయి! ఇది వివాహ వ్యవస్థలో చాలా సమస్యలను కలిగిస్తుంది! తల్లి మరియు భార్య ఇద్దరి మధ్య కొడుకు నలిగి పోతాడు...తల్లి కన్నా పెళ్ళమే బెల్లం అనుకున్న మరుక్షణం కొడుకు ఇంటి వైపు తల్లి చూడదు!! అటు తల్లి ఇటు పెళ్ళాం మధ్య మానసిక వేదనకు గురయ్యే పుత్ర రత్నాలు కూడా కోకొల్లలు!!

ఈ ఇంటికి నేను మొదటి కోడలు ను అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది..

35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను... అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది...దానికి చూసుకోవడానికి కోడలుకు ఇంటి బాధ్యత అప్పగించేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళు మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి...ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు... ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం, కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి...మనవలతో అడుకొనివ్వని కోడళ్ళు...అతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది!

కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు... చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు...పూజలు పునస్కారాలు లేకుండా, స్నానం ఆచరించ కుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ పనితీరు వంట బట్టలేక ఏదైనా మాట అత్త గారు అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూం లో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లి పై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తే హై-సెక్యూరిటీ జైలు లో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది.. అత్త 'నియమాలు' కోడలు కు నచ్చవు...కోడలు తీరు అత్తకు నచ్చదు...

పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందో

అత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ!

వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం., ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళ్ళు చేస్తారు...తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమ గా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది...మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు. కానీ వంటింట్లో ఏదో దోచుకుపోతుంది అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు...కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది! భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి... కానీ ఈ తరం కోడళ్ళ లో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది.

# “ఆధార్ - ఆధారం”

ఆధార్ లేక ఆదరణకు నోచుకోని అనాధలెందరో మన దేశంలో అడుగడుగునా తారస పడతారు.

ఆధార్ కార్డు కావాలంటే గూడు ఉండాలి కదా!

అడుక్కునే వారు ఈ పంచనా, ఆ పంచనా, పడిగాపులు పడుతూ నివసిస్తూ వంచనకు గురౌతున్నారు.

రైల్వే స్టేషన్లు బస్ స్టాండ్లు నగర కూడళ్ల ఫుట్ పాత్ లు వారి నివాస కేంద్రాలు.

లెక్కలకు రాని, రెక్కలు లేని జీవులు వారు.

వీరు ప్రభుత్వ లెక్కలలో పరిగణించబడరు.

అనాదిగా కాన వస్తున్నా రాను రాను ఎక్కువ అవుతున్నారు.

వలస జీవులు అనుకోవచ్చు. వీరికి పౌరసత్వం ఉండదు. కన్న వారెవరో తెలియదు. కుల మతాలకు అతీతులు. ఉన్న ఊరే వారి ఊరు. భిక్షటన కొందరిది.

బిత్తర చూపులు ఆదరించి అక్కున చేర్చుకుని ఆదరించే వారెవరు వారిని. ప్రభుత్వం పట్టించుకోదు. వీరిలో కొందరు వ్యసనాలకు చోర వృత్తికి బానిసలై పట్టుబడి బందీలుగా బలై పోతున్నారు.

రక్షణ లేదు, శిక్షల నుంచి తప్పించుకోలేరు, బెయిల్ ఇచ్చే వారుండరు. జైలు జీవితం గడప వలసిందే.

బాల్య దశలోనే వీరిని కొందరు మాఫియాలు గుర్తించి, వారిని అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపిస్తూ ఉపయోగించుకునే వ్యవస్థలు లేక పోలేదు. వీరిలో మహిళలు లేక పోలేదు.

సాంగత్యంలో సంతానం కలిగివారు కూడా వీరి లాగే బ్రతుకు బండి గడప వలసినదే.

అభాగ్య జీవులు. సమాజం కూడా వీరిని పట్టించు కోదు, సానుభూతి తప్ప.

అనుభూతులు తెలియని అభాగ్యులు. ఈ మధ్యనే ప్రభుత్వం వారికీ డబ్బులు వేయవద్దు,



ఆహారం మాత్రమే పెట్టండి అని ప్రకటించింది.

అది అందరికీ సాధ్యం కాదు. వీరి జీవితాలింతేనా! నిరుప యోగం గా మిగలవలసిందేనా!

డా. నండూరి రామక్రిష్ణ

## కొనుగోలు దారునికి అందుబాటులో ఇసుక ధర

### భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లకు ఆదేశం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొనుగోలు దారునికి ఇసుక రేటు అందుబాటులో ఉండాలని భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో ఇసుకపై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారుల నుండి వసూలు చేయాలని వెల్లడించారు. ఇసుక నిల్వ పాయింట్ల వద్ద రవాణా చార్జీలను శాశ్వతంగా డిస్ప్లే చేయాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద ట్రక్కులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. రవాణా ఛార్జీలు రీజనబుల్ రేటు తో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రవాణా ఛార్జీలను జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించాలని చెప్పారు. స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలన్నారు.

భూగర్భ గనుల శాఖ కమీషనర్ ప్రవీణ్ కుమార్ జిల్లాల వారీగా ఇసుక నిల్వ, వార్షిక డిమాండ్ యొక్క కార్యాచరణ ప్రణాళిక, రీచ్ ల గుర్తింపు, రవాణా చార్జీలు, తదితర వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సురేంద్ర



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు .ఈ సందర్భంగా సురేంద్ర నారా లోకేష్‌తో మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులు పై చర్చించి తనతో పాటు అనకాపల్లి నియోజకవర్గం లో మొదటినుంచి పార్టీకి కష్టపడుతున్న సీనియర్ నాయకులని, కూటమికి ముందు వచ్చినవారిని పూర్తి స్థాయిలో పార్టీకి చేసిన కృషి ని బట్టి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. నారా లోకేష్ కచ్చితం గా తొందర్లోనే ప్రతి నియోజకవర్గం లో పార్టీకి కష్టపడిన అందరి వివరాలు సేకరిస్తున్నామని తొందరలోనే నామినేటెడ్ పదవులతో గౌరవిస్తామని నారా లోకేష్ చెప్పారని తెలియజేసారు.

# పారిశుద్ధ్య పక్షోత్సవములు.. ర్యాలీ



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకులోయలో పారిశుద్ధ్య పక్షోత్సవములు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరకులోయ ఎంపీడీవో వెంకటేష్ సర్పంచ్ దాసు బాబు పారిశుద్ధ్యం పై అవగాహన ర్యాలీని నిర్వహించారు ప్లాస్టిక్ నివారించాలని నినాదాలు చేస్తూ పంచాయతీ కార్మికులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసు బాబు మాట్లాడుతూ నేటికీ 15 రోజుల నుండి ఎడ తరుపు లేకుండా కురుస్తున్న వానల వల్ల దోమలు ఎక్కువగా వ్యాపించడంతో అనేకమంది అనారోగ్యాలు పాలవుతున్నారని అందు నిమిత్తం ప్రతి ఒక్కరూ చెత్తాచెదారులను నిర్లక్ష్యంగా పారువేయకుండా శ్రద్ధతో పంచాయతీ ట్రాక్టర్లు పై చెత్తలను పారివేయాలని ఇళ్లల్లో వర్షపునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని లేనిపక్షంలో నిలువ ఉన్న మురుకు నీటిలో డెంగు సంబంధించిన దోమలు పెరిగే అవకాశం ఉందని దీనివల్ల ప్రజలు అనారోగ్య పాలవుతారని ఆయన సూచించారు ప్రతి వ్యాపారస్తులు ప్రతి ఇంటి యజమానులు నిర్లక్ష్యం చేయకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం : రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మెన్, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా దేశానికి, రాష్ట్రపతి పదవికి వన్నె తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితాన్ని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని అన్నారు. ఆయన తుది శ్వాస ఉన్నంత వరకు విద్యార్థులతోనే గడిపి విద్యార్థులకు తన అనుభవాన్ని జ్ఞానాన్ని బోధిస్తూనే తుది శ్వాస విడిచారని అటువంటి మహోన్నత వ్యక్తికి ఘనంగా నివాళు లర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎన్ కాలేజ్ ప్రిన్సిపల్ కోరుబిల్లి రమేష్, ఎన్ఎస్-ఎస్ ఆర్గనైజర్ జమీర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బొట్టాచిన్ని యాదవ్, కోటిపల్లి జేజి బాబు, శిల్పపర శెట్టి బాబీ, జగన్నాథ స్వామి ఆలయ చైర్మన్ దాడి బుజ్జి,బల్ల సురేష్, పత్తి సాయి థియేటర్ మేనేజర్ ప్రసాద్,పెంటకోట సాగర్, రేబాక మధు, ఆల్తి శ్రీను, పలక కాసులు, బండి అప్పారావు, గంటా శివ, పెంటకోట కిషోర్, పెంటకోట కనుమ నాయుడు, షేక్ బాషా, అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు, డివిఎన్ కాలేజ్ విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం 27వ వార్డులో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యతని వార్డు ప్రజలకు తెలియజేసి, పార్టీ కోసం పాటుపడిన ప్రతి ఒక్క సభ్యుడి కుటుంబానికి ప్రమాద బీమా, పూర్తిస్థాయి పాక్షిక అంగవైకల్య బీమా, 5 లక్షలు వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందనీ అవగాహన కల్పించారు.

ఈ ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త శివ ప్రసాద్ రెడ్డి, 27వ వార్డు జనసేన అధ్యక్షులు జి. సురేష్ బాబు (చంటి) ముఖ్య నాయకులు టాక్సీ రాజు, 27 వార్డు జనసేన కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

## ప్రైమ్ వీడియో ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్: ది రింగ్స్ ఆఫ్ పవర్ రాబోయే రెండో సీజన్ కోసం కొత్త ట్రైయిలర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐతిహాసిక సీరీస్ ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్: ది రింగ్స్ ఆఫ్ పవర్ ఎంతగానో ఎదురుచూడబడుతున్న రెండవ సీజన్ ను ప్రైమ్ వీడియో ప్రదర్శించినవేళ శాన్ డియాగో శుక్రవారం మిడిల్-ఎర్త్ గా మారింది. షో నిర్వాహకులు జే.డి. పేనే, పాట్రిక్ మాక్కే ఐకానిక్ హాల్ హెచ్ వేదికపై ఎమ్మి-నామినేట్ చేయబడిన నటి, ప్రముఖ ఫ్యాన్ యెట్టె నికోలె బ్రౌన్ (అవెంజర్స్: ఎండ్?గేమ్, కమ్యూనిటి) చే మోడరేట్ చేయబడిన ఒక సజీవ, అంతర్దృష్టి కలిగిన సంభాషణ కోసం దజనుకు పైగా నటీనటులను కలిశారు.

ఈ తారాగణం రాబోయే సీజన్ కోసం ఒక కొత్త ప్రత్యేకమైన ట్రెయిలర్ ను విడుదల చేయడం ద్వారా భారీ కన్వెన్షన్ సెంటర్ హాల్ లో నిండి ఉన్న 6,500 ఫ్యాన్స్ కు వినోదాన్ని అందించారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ట్రెయిలర్ ఎంతో భయపడిన లెజెండరీ విలన్ సౌరాన్ తిరిగి ఆవిర్భవించడము గురించి దృష్టి కేంద్రీకరిస్తుంది, తద్వారా తన రాజ్యాల మధ్య సుదీర్ఘ పోరాటం తరువాత లభించిన శాంతి తరువాత మిడిల్-ఎర్త్ కు చీకటి మరియు చెడు తిరిగి వస్తున్నాయని ప్రకటించింది. ఈ ట్రెయిలర్ సౌరాన్ యొక్క మోసము మరియు కుట్రల శక్తుల సహాయముతో టైట్యులార్ రింగ్స్ ఆఫ్ పవర్ యొక్క సృష్టిని ప్రాధాన్యీకరించింది.

షెలాబ్, బరో-వైట్స్ సైన్యము, హిల్-ట్రోల్ డమ్రోడ్, ఒక సీ వర్మ్, మరియు ఎంట్స్ తో సహా ఈ సీజన్ లోకనిపించే అద్భుతమైన మరియు కొన్నిసార్లు భయానకమైన జీవుల గురించి గ్లింప్సెస్ చూసి ఫ్యాన్స్ చాలా సంతోషించారు. కట్టుకదలకుండా కూర్చున్న గుంపు ఈ రెండవ సీజన్ యొక్క కథనములో కీలకమైన అనేక యుద్ధ దృశ్యాల టీసెస్ ను కూడా ఆనందించారు.

షో హాల్ హెచ్ ప్యానెల్ లో పాల్గొన్న తారాగణ సభ్యులు సింథియా అడ్డై-రాబిన్సన్, రాబర్ట్ అరమాయో, మాక్సిం బాల్డ్రీ, మోర్ఫైడ్ క్లార్క్, ఇస్మాయెల్ క్రూజ్ కార్డోవ, చార్లెస్ ఎడ్వర్డ్స్, ట్రిస్టాన్ గ్రావెల్లె, శాం హజెల్డిన్, ఎమ హోర్వత్, టైరో ముహాఫిడిన్, సోఫియా నోంవెటె, లాయడ్ ఓవెన్, మెగాన్ రిచర్డ్స్, చార్లీ వికర్స్, బెంజామిన్ వాకర్ మరియు డేనియల్ వేమాన్.

# డ్రైనేజీ లేక మురికి నీళ్లతో చిన్నగడ్డ వాసుల ఇక్కట్లు

### జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల ఆందోళన



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 516ఇ కి గ్రామాలలో రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం తక్షణమే చేపట్టాలని చిన్నగడ్డ గ్రామస్తులు కోరుతున్నారు.

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు కొండల నుంచి నీరు గ్రామాలలోకి వస్తుండడంతో తమ ఇళ్లన్నీ మురికి నీటితో నిండిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సమస్యను పరిష్కరించాలంటూ మండల జనసేన ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చింతపల్లి తాహసిల్దార్ టి రామకృష్ణకు లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిని గ్రామానికి ఎత్తులో నిర్మించారని, అయితే రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించకపోవడం వల్ల వర్షపు నీరు, కొండలపై నుంచి వచ్చే వరద నీరు నేరుగా గ్రామాలలో ఇళ్లలోకి చొచ్చుకొస్తుందని, దీనివల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఈ సందర్భంగా స్పందించిన స్థానిక తాసిల్దార్ సంబంధిత పంచాయతీ సెక్రటరీ కే శ్రీనివాస్ ను సమస్యను పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ శ్రీనివాస్ చిన్నగడ్డ గ్రామాన్ని సందర్శించి, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్, దోమలు వృద్ధి కాకుండా ఆయిల్ బాల్లను వేయించారు. ఎన్ హెచ్ 516ఈ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు చిన్న, బాబీ, చిన్నగెడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతలూరు ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎంపి సీఎం రమేష్ సిబ్బంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఎం పి సీఎం రమేష్ అదేశాల మేరకు ఆయన వ్యక్తిగత సహాయకుడు విజయ్ ఇతర కూటమి నేతలు శుక్రవారం మాడుగుల నియోజకవర్గం చింతలూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ అలసత్వం వల్ల 5 సంవత్సరాల నుండి వర్షాల కారణంగా పడిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, వంట గదులను పరిశీలించి సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మత్తులను చేయవలవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.త్వరలో సిఎం రమేష్ కూడా ఇక్కడికి వస్తారని, ఈలోగా పాఠశాల భవనాలకు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి గడ్కరీ తో ఎంపి సీఎం రమేష్ భేటీ

### అనకాపల్లి -రాజమండ్రి 6 లేన్ల రోడ్డు నిర్మాణానికి సీఎం రమేష్ వినతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర రోడ్లు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రి వర్యులు నితిన్ జయరామ్ గడ్కరీ ని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపి సీఎం రమేష్ బేటీ అయ్యారు. డిల్లీలోని కేంద్ర మంత్రి గడ్కరీ కార్యాలయం లో స్వయంగా కలసి వినతిపత్రం అందజేసారు. ప్రధాన రహదారి అయిన అనకాపల్లి - రాజమండ్రి మధ్య ప్రస్తుతం ఉన్న రహదారి రద్దీ పెరగడం వలన ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందుల తలెత్తుతున్నాయన్నారు. కనుక సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 లేన్ల రహదారి నిర్మించడం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో బాటు,వాహనదారులకు రవాణా సౌకర్యం మెరుగవుతుందని ఎంపి సీఎం రమేష్ కేంద్ర మంత్రికి వివరించారు.కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించి నట్లుగా ఆ ప్రకటన ద్వారా తెలియజేసారు.

## పుట్టుమచ్చలు (కళ్లు - గెడ్డం)

‘కుడికంటి రెప్ప పై’ పుట్టుమచ్చ వుంటే ... డబ్బుకు కొదవ వుండదు. సంపాదనకి తగిన విధంగా ఖర్చు చేస్తూ,విచారానికి దూరంగా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుంటారు. తమకి తామే గొప్ప వాళ్లుగా భావించుకుంటూ మిగతా వారిని తక్కువగా చూస్తూ గర్వాన్ని ప్రదర్శిస్తుంటారు. వీరిలో దైవభక్తి అధికంగానే ఉన్నప్పటికీ, సమయం రాగానే తమ సహజమైన స్వభావాన్ని చూపుతూ గొప్పలకి పోతుంటారు.

‘ఎడమ కనురెప్ప పై’ పుట్టుమచ్చ ... అపకీర్తినీ ... అవమానాలను తెచ్చి పెడుతుంది. స్వతహాగా వీరికి వుండే అహంకారంవల్ల శత్రువులు ఏర్పడతారు. సహజంగానే అహంకారం అందరికీ దూరం చేయడమే కాకుండా, అన్ని విధాలా కుంగదీస్తుంది. నామ మాత్రమైన సంపాదన ... నిరాశా నిస్పృహలతో వీరి జీవితం కొనసాగుతుంది.

‘పై కనురెప్ప లోపలి భాగంలో’ పుట్టుమచ్చ వుంటే ... అదృష్ట వంతులు ... ఐశ్వర్య వంతులని చెప్పాలి. తోటి వారిని వీరు అభిమానిస్తారు ... దైవాన్ని ఆరాధిస్తారు. తమ కింది స్థాయివారికి ఆదర్శ ప్రాయులై నడుచుకుంటూ, దేవుడికి విశేషమైన రీతిలో కానుకలను సమర్పిస్తుంటారు. ఇక ‘కిందిరెప్ప లోపలి భాగంలో’ వుంటే ... పైన చెప్పబడినవాటికి భిన్నమైన ఫలితాలు వుంటాయి.

ఇక పుట్టుమచ్చ ‘గెడ్డం మధ్య భాగంలో’ వుంటే ... తెలివి తేటలు ... నేర్పు ... ఓర్పు కలిగిన వారిగా కనిపిస్తారు. ప్రేమానురాగాలను ప్రదర్శించడమే కాదు ... అవసరమైతే త్యాగాలకు సైతం సిద్ధపడతారు. సంపాదించిన డబ్బును సద్వినియోగం చేస్తూ, తమ ఉదార స్వభావంతో అందరి ప్రశంసలు అందుకుంటూ వుంటారు.

ఇక ‘గెడ్డం కింద’ పుట్టుమచ్చ వుంటే ... సంగీత సాహిత్యాల విషయంలో విశేషమైన కృషి చేస్తారు. తమ మాటకారి తనంతో శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకునే నేర్పు వీరి సొంతం. పుట్టుమచ్చ ‘గెడ్డానికి కుడివైపున’ వుంటే ... మంచి ప్రతిభావంతులుగా ప్రశంసలు అందుకుంటారు. మాట కారితనంతో అందరినీ ఆకట్టుకుంటూ, అందరూ గొప్పగా చూసే హోదాను కలిగి వుంటారు.

ఇక ‘గెడ్డానికి ఎడమవైపున’ పుట్టుమచ్చ వుంటే ... కోపిష్టి అనే ముద్ర వేయించుకుంటారు. విషయమేదైనా కోపంగా మాట్లాడుతూ చుట్టు పక్కల వున్న వారిని శత్రువులుగా చేసుకుంటారు. ఇక సంపాదించిన డబ్బును అవసరమా ... కాదా ... అనే విచక్షణ లేకుండా విచ్చల విడిగా ఖర్చు చేస్తుంటారు. అందువలన వీరి జీవితం ఎప్పుడూ ఒడిదుడుకుల్లోనే సాగిపోతూ వుంటుంది.

ఇక స్త్రీల విషయంలో గెడ్డం మీద పుట్టుమచ్చ సర్వ శుభాలను చేకూరుస్తుంది. గుణవంతుడైన భర్త లభించడం ... అతనికి మంచి సంపాదన వుండటం ఆమె అదృష్టమేనని చెప్పాలి. కుటుంబాన్ని ఆమె ఓ పద్ధతి ప్రకారం నడిపించడం వలన, నిండు కుండలా ఆ సంసారం హాయిగా ... సాఫీగా సాగిపోతుంది.



# సినిమా



## విజయ్ సేతుపతి హిట్ సినిమాను రీమేక్ చేయనున్న బాలీవుడ్ హీరో



ఒక భాషలో హిట్ అయిన సినిమాను మరో భాషలో రీమేక్ చేయడం సహజమే. తాజాగా ఓ సూపర్ హిట్ సినిమా రీమేక్ కానుందనే వార్త వైరల్‌గా మారింది. ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది విజయ్ సేతుపతి నటించిన 'మహారాజ'. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌లలో చేరింది. ఇప్పుడీ సినిమాను బాలీవుడ్ హీరో రీమేక్ చేయనున్నట్లు తెలుస్తోంది. బీటౌన్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ ఈ సినిమాను రీమేక్ చేయనున్నారట. ఇప్పటికే దీని హిందీ హక్కులను ఆయన కొనుగోలు చేసినట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇలాంటి వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో ఆమిర్ ముందుంటారు. గతంలో ఆయన తండ్రి పాత్రలో నటించిన 'దంగల్' సూపర్ హిట్‌గా నిలిచి ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన ఇండియన్ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు 'మహారాజ'ను రీమేక్ చేస్తే ఇది కూడా ఆయన కెరీర్‌లో నిలిచిపోయే చిత్రమవుతుందని సినీప్రియులు భావిస్తున్నారు. విజయ్ సేతుపతి 50వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమాలో ఆయన నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు వచ్చాయి. రూ.20 కోట్లతో రూపొందించిన 'మహారాజ' రూ.100 కోట్లకు పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుంది.

## భారీ హైప్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాజ్ తరుణ్ 'పురుషోత్తముడు'



టాలెంట్ పరంగా ఎలాంటి మైనస్ లు లేని నటుడు రాజ్ తరుణ్. కెరీర్ ఆరంభంలో వరుస హిట్స్ కొట్టిన రాజ్ తరుణ్ ఆ తర్వాత సక్సెస్ కు దూరమయ్యాడు. ఈ యువ హీరో కొద్దిగా గ్యాప్ తీసుకుని నటించిన చిత్రం పురుషోత్తముడు. రామ్ భీమన దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రానికి డాక్టర్ రమేశ్ తేజావత్, ప్రకాశ్ తేజావత్ నిర్మాతలు.

ఈ చిత్రంలో రాజ్ తరుణ్ సరసన హాసిని సుధీర్ హీరోయిన్ గా నటించింది. ప్రకాశ్ రాజ్, రమ్యకృష్ణ, మురళీ శర్మ వంటి అగ్రశ్రేణి నటులు కీలకపాత్రలు పోషించారు. పురుషోత్తముడు చిత్రం విడుదలకు ముందే భారీ హైప్ సొంతం చేసుకుంది. అందుకు కారణం టీజర్, ట్రైలర్ లో ఉన్న కంటెంటే.

చిత్ర నిర్మాతలు రమేశ్, ప్రకాశ్ ప్రమోషన్స్ బాగా శ్రద్ధ చూపడంతో ఆడియన్స్ లో ఈ సినిమాపై విపరీతమైన ఆసక్తి ఏర్పడింది. అనుకున్నట్టుగానే థియేటర్లలో రిలీజైన పురుషోత్తముడు చిత్రం కొన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది. సినిమా ప్రథమార్థంలో ఎంటర్టయిన్ మెంట్ కు లోటు ఉండదు. సెకండాఫ్ లో డ్రామాకు పెద్దపీట వేశారు.

గోపీసుందర్ సంగీతం పురుషోత్తముడు చిత్రానికి ప్లస్ అయింది. విలువల పరంగా నిర్మాతలు ఎక్కడా రాజీపడలేదన్న విషయం సినిమా క్వాలిటీయే చెబుతుంది. కథ పాతదే అయినా, కథనం పరంగా కొత్తదనం తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు.

హీరో-హీరోయిన్ పరిచయం, లవ్ ఎపిసోడ్ ప్రేక్షకులకు వినోదాన్నందిస్తుంది. పీజీ విందా కెమెరా పనితనం ఆకట్టుకునే విధంగా ఉంటుంది.

## ఆ దేశంలో 'హనుమాన్' రిలీజ్



తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్'. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన ఇది బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. చిత్ర బృందానికి పాన్‌ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఈనేపథ్యంలో ఇప్పుడీ సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న ఇది అక్కడి ప్రేక్షకులను అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు సిద్ధమైంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుంది" అని పేర్కొన్నారు. HanuManInJapan హ్యాష్‌ట్యాగ్ జత చేశారు.

సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని ముడిపెట్టి తీసిన చిత్రం 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతాఅయ్యర్ కథానాయిక పాత్ర పోషించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు అంచనా. దీనికి కొనసాగింపుగా 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. "హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు" అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

## ఓటీటీలోకి జాన్వీ కపూర్ స్పోర్ట్స్ డ్రామా



రాజ్‌కుమార్ రావ్, జాన్వీ కపూర్ జంటగా శరణ్ శర్మ తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. క్రికెట్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు రాగా అందులో జాన్వీ నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ చిత్రం కోసం జాన్వీ ఎంతో కష్టపడినట్లు పలు ఇంటర్వ్యూల్లో వెల్లడించారు. ఇప్పుడీ సినిమా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదల కానుంది. జులై 26 నుంచి ప్రసారం కానుంది. కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావ్, రాజేశ్ శర్మ, కుముంద్ మిశ్రా తదితరులు కీలకపాత్రల్లో కనిపించారు.

మహేంద్ర (రాజ్ కుమార్ రావ్) ఓ ఫెయిల్యూర్ క్రికెటర్. మరో ఏడాది అవకాశమిస్తే తానేంటో నిరూపించుకుంటానని బతిమాలతాడు.

అయినా తండ్రి వినిపించుకోకుండా తన స్పోర్ట్స్ షాప్ నిర్వహణ బాధ్యతల్ని అప్పగిస్తాడు. మహిమ అగర్వాల్ (జాన్వీ కపూర్)తో పెళ్లి చూపులు ఏర్పాటు చేస్తారు. తన ఫెయిల్యూర్ స్టోరీ చెప్పినప్పటికీ మహేంద్ర మనసు నచ్చి పెళ్లి చేసుకోవడానికి అంగీకారం తెలుపుతుంది మహిమ. వైద్యురాలైన ఆమెకీ క్రికెట్ అంటే పిచ్చి. అలా ఆ ఇద్దరి క్రికెట్ ప్రేమ వాళ్లని ఎక్కడి వరకు తీసుకెళ్లింది? అనేది కథాంశం.

## సినిమాలు చేస్తూనే ఉంటాను.. మీ పని మీరు చేసుకోండి



నేను సినిమాలు చేస్తూనే ఉంటాను... మీ పని మీరు చేసుకోండంటూ నటుడు విశాల్ తమిళ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు కౌంటర్ ఇచ్చారు. విశాల్‌కు సినిమాలు చేయవద్దంటూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాను సినిమాలు చేయడం మానుకునేది లేదన్నారు.

ఒకవేళ తనను ఆపే ప్రయత్నం చేస్తే నిర్మాతలమని చెప్పుకునే కొందరు ఎప్పటికీ సినిమాలు ప్రొడ్యూస్ చేయలేరన్నారు. తన హయాంలో ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సభ్యుల సంక్షేమానికి నిధులు వినియోగించామన్నారు. వృద్ధులు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నవారికి ఆరోగ్య బీమా కల్పించామన్నారు. ఈ నిర్ణయాలు కూడా తోటి సభ్యులతో కలిసి తీసుకున్నవే అని వెల్లడించారు.

మీ పని మీరు సక్రమంగా చేయండి... పరిశ్రమ కోసం ఎంతో చేయాల్సి ఉందని వ్యాఖ్యానించారు. రెట్టింపు పన్ను, థియేటర్ నిర్వహణ ఖర్చుల సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. తాను సినిమాలు చేస్తూనే ఉంటానని... తనను ఆపే ప్రయత్నం చేసే ముందు ఓసారి ఆలోచించుకోండని హితవు పలికారు.

## 'కమిటీ కుర్రోళ్ళు' లాంటి మంచి చిత్రాన్ని ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు: హీరో సిద్ధూ జొన్నలగడ్డ



'కమిటీ కుర్రోళ్ళు' సినిమా ట్రైలర్‌ను యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ రిలీజ్ చేశాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడాడు. 'కమిటీ కుర్రోళ్ళు' లాంటి మంచి చిత్రాన్ని ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారని సిద్ధూ అన్నాడు.

"నన్ను పిలిచి ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగమయ్యేలా చేసిన నిహారిక గారికి థ్యాంక్. ఇది చిన్న చిత్రం కాదని అర్థమైంది. అసలు చిన్న సినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. ఓ సినిమాకు తక్కువ ఖర్చు పెడతాం. ఎక్కువ ఖర్చు పెడతామంతే. ఇది చాలా పెద్ద బడ్జెట్‌తో తీసిన పెద్ద సినిమాలా కనిపిస్తోంది. విజువల్స్ బాగున్నాయి. ఇలా కొత్త వారితో ఇంత మంచిగా చిత్రాన్ని తీయడం అంటే మామూలు విషయం కాదు. యదు గారికి ఇది మొదటి సినిమాలా అనిపించడం లేదు. సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. నిహారిక మల్టీ టాలెంటెడ్. నటిస్తున్నారు.. నిర్మిస్తున్నారు. షోలు చేస్తున్నారు. ఆమెకు ఈ చిత్రం పెద్ద హిట్ అయి భారీ లాభాల్ని తెచ్చి పెట్టాలి. ఇలాంటి మంచి చిత్రాలు వస్తే ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. పెద్ద హిట్ చేస్తారు" అని సిద్ధూ ఆశాభావం వ్యక్తం చేశాడు.

నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. "షూటింగ్ ఉన్నా కూడా పిలిచిన వెంటనే వచ్చిన సిద్ధూ గారికి థ్యాంక్స్. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేశ్ గారు లేకపోతే సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. టీం అంతా కలిసి కష్టపడి సినిమా చేశాం. మూవీకి పని చేసిన ప్రతి ఒక్కరూ బెస్ట్ ఇచ్చారు. అందరికీ థ్యాంక్స్. కమిటీ కుర్రోళ్ళు అంతా మూడేళ్లుగా సినిమా కోసం పని చేస్తూనే ఉన్నారు. అందరూ వారి వారి పాత్రలకు ప్రాణం పోశారు. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి" అని అన్నారు.

దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ.. "మా ఈవెంట్‌కు వచ్చిన సిద్ధూ గారికి ధన్యవాదాలు. మా సినిమాలో నటించిన 11 మంది కూడా సిద్ధూ గారిలానే ఎంతో కష్టపడుతుంటారు. మా టెక్నికల్ టీం సపోర్ట్ వల్లే సినిమాను ఇంత బాగా తీయగలిగాను. సినిమా చూస్తే చాలా రీఫ్రెష్‌గా అనిపిస్తుంది. నిహారిక, ఫణి లేకపోతే మూవీని ఇంత బాగా తీసేవాళ్లం కాదు. రమేశ్ గారు మాకు ఎంతో అండగా నిలిచారు. మేం మంచి చిత్రాన్ని తీశాం. ఆగస్ట్ 9న మా సినిమా థియేటర్లలోకి రానుంది. అందరూ చూసి సక్సెస్ చేయండి" అని అన్నారు.

నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ.. "మా కమిటీ కుర్రోళ్ల టీమ్‌కు కంగ్రాట్స్. చాలా మంచి చిత్రాన్ని తీశాం. సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ కంగ్రాట్స్. మా ఈవెంట్‌కు వచ్చిన సిద్ధూ గారికి ధన్యవాదాలు. ఎమోషనల్ క్యారీ అయ్యేటట్టుగా.. అనుకున్నది అనుకున్నట్టుగా యదు సినిమాను తీశారు. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి" అని ప్రేక్షకులను కోరారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రమేశ్ మాట్లాడుతూ.. "ట్రైలర్ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. సినిమా కూడా అందరికీ నచ్చుతుంది. యదు గారు మంచి సినిమాను తీశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మంచి యూత్ ఫుల్ సినిమాను తీశారు. ఇలాంటి సినిమాకు సిద్ధూ లాంటి హీరో గెస్టుగా రావడం ఆనందంగా ఉంది. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. చూసి అందరూ సక్సెస్ చేయాలి" అని అన్నారు.

ఇక మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ దేవ్ మాట్లాడుతూ.. "మా ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సిద్ధూ గారికి థ్యాంక్స్. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన మా దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన సాంగ్స్ అందరికీ నచ్చాయి. ట్రైలర్ కూడా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ఇంత మంచి సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. ఆగస్ట్ 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి.. అందరికీ నచ్చుతుంది" అని అన్నారు.

కెమెరామెన్ రాజు మాట్లాడుతూ.. సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు గెస్టుగా వచ్చిన సిద్ధూకి ధన్యవాదాలు అని అన్నారు. యదు గారు మంచి కథను రాశారని, సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్ అని పేర్కొన్నారు. తన విజువల్స్‌ను మ్యూజిక్ డైరెక్టర్ మరో లెవెల్‌కు తీసుకెళ్లారని, సినిమాను అందరూ చూడాలని ఆయన అన్నారు.

కాగా నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. అంతా కొత్త వారితో చేస్తున్న ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. ఇక సినిమాకు సంబంధించి ఇది వరకు రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

## అల్లరి నరేశ్ కొత్త సినిమా.. కీలకపాత్రలో యంగ్ హీరోయిన్



వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది.

'అ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

# కాకినాడలో శృంగేరి జగద్గురువుల మహిమాన్వితం



ఈ సృష్టిలో సమస్త మానవాళి ఆనందంగా ఉండాలన్న ముఖ్యంగా మానవుడు తన మనసులో వస్తున్న చెడు ఆలోచనలు విడనాడి సన్మార్గంలో నడవాలన్నా గురు ఆశీస్సులు తప్పకుండా ఉండాలి. అటువంటి జగద్గురు శృంగేరి పీఠం శ్రీ భారతి మహా తీర్థ స్వామివారు సన్యాసం స్వీకరించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాకినాడ జిల్లా తాండవ నది పరివాహక ప్రాంతంలో కొలువైన శ్రీ తపోవన పీఠం సచ్చిదానంద సరస్వతి స్వామీజీ నేతృత్వంలో భారతదేశవ్యాప్తంగా ఉన్న సామవేద సుప్రసిద్ధ పండితుల ఒక చక్కని కార్యక్రమం నిర్వహించారు.

నిజానికి దేశంలో ఉన్న సామవేద సుప్రసిద్ధ పండితులంతా ఒకే చోట కలవాలి అంటే ఆషామాషీ విషయం కాదు అని చెప్పుకోవచ్చు. అటువంటి మహానుభావులు అతిరథులైన సామవేద సుప్రసిద్ధ పండితులంతా కాకినాడ జిల్లా తుని తాండవనది పరివాహక ప్రాంతంలో కొలువైన శ్రీసచ్చిదానంద తపవన ఆశ్రమానికి రాష్ట్ర సుప్రసిద్ధ పండితులు శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ పిలుపుమేరకు చేరుకున్నారు.

శృంగేరి పీఠం జగద్గురు అయినటువంటి శ్రీ భారతి మహా తీర్థ స్వామివారు సన్యాసం స్వీకరించి ఈ సృష్టిలో ఉన్న సకల జీవరాసులు బాగుండాలి. ప్రజలంతా బాగుండాలని ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. అటువంటి భారత మహా తీర్థ స్వామివారు సన్యాసం స్వీకరించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తపోవన ఆశ్రమంలో సువర్ణ భారతి మహెూత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముందుగా సుప్రసిద్ధ పండితులతో పాటు వేద పండితులు తదితరులంతా జగద్గురులు ఫోటోను వేయించింపచేసి గణపతి పూజతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అనేక రకాల సువాసన పుష్పాలతో జగద్గురువును అర్చించి ప్రత్యేక హారతులు అందజేశారు. ఈ సందర్భంగా జగద్గురువుల పాదం మోపిన నేల పరమ పావనం అవుతుందని సాక్షాత్తు కాశీకి ఉన్నంత శక్తి ఈ తపోవన ఆశ్రమానికి ఉందని జగద్గురువు రాకతో ఈ నేల పునీతమైందని సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు.

అనంతరం సామవేద సుప్రసిద్ధ పండితులకు కనీవినీ ఎరుగని రీతిలో తపోవనం పీఠాధిపతుల ఆధ్వర్యంలో వేద పండితులు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఒక్కొక్కరికి చక్కని గజమాల సమర్పిస్తూ నూతన వస్త్రాల సమర్పించి బంగారు పుష్పాలతో అర్చించి సామవేద ఆచార ప్రకారం వేదమంత్రాలు నడుమ ప్రత్యేక ఆశీర్వచనం అందజేశారు. లోక కళ్యాణార్థం జరుగు ఇటువంటి కార్యక్రమం కనులారా చూసినా విన్నా సకల పాపాలు హరించి మానవాళి సంతోషంగా ఉంటుందని శ్రీ సరస్వతీ స్వామీజీ తెలిపారు . ఈ కార్యక్రమాలతో కాకినాడ జిల్లా ఆధ్యాత్మిక సువాసన వెదజల్లుతుంది.

# స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం : గంటా రవితేజ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కలలు కనండి ఆ కలలు సాకారం చేసుకోండి అని నిరంతరం విద్యార్థులకు, యువతకు లక్ష్య నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని తెలుగుదేశం యువ నాయకులు గంటా రవితేజ అన్నారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్(సన్) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ముందుగా అబ్దుల్ కాలం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ పటంలో నిలిపిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని ఆయన సేవలను కొనియాడారు. స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి మాట్లాడుతూ దివంగత అబ్దుల్ కలాం విగ్రహాన్ని తెలుగు రాష్ట్రాల్లో మొదటి సారిగా భీమిలి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థి సమాజానికి చేరువేయడానికి స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ సూర్య ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యార్లగడ్డ జీవన్ కుమార్, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు కర్రి నరేష్ కాకర సురేష్, దలై శివ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు గురైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అనకాపల్లి ఎంపీ ఆదేశాలతో మహర్దశ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీ.ఎం రమేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన మాడుగుల మండలం బీజేపీ శ్రేణులు.

మడుగుల మండలంలో గల చింతలూరు పంచాయతీ పరిధి లోగల సి.హెచ్ గదబూరులో ఉన్న ఎంపీపీ స్కూల్ శిథిలావస్థలో ఉన్న పాఠశాల సమస్యను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ దృష్టికి బీజేపీ నాయకులు తీసుకువచ్చిన నేపథ్యంలో నిన్నటి రోజున ఎం.పీ వ్యక్తిగత కార్యదర్శి విజయ్ పరిశీలించిన అనంతరం విద్యార్థుల సౌకర్యార్థం తక్షణమే సీ.ఎం రమేష్ సొంత నిధులుతో తాత్కాలికంగా షెడ్, వాల్ నిర్మాణం పనులు ప్రారంభించాము అని మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయి షెడ్డు నిర్మాణం పూర్తవుతుందని అదేవిధంగా త్వరలోనే పాఠశాల కు నూతన భవనం నిర్మాణం చేపడతామని ఇప్పటికే భవనం కొరకు స్థలం పరిశీలన కూడా పూర్తి చేశామని నిర్మాణ పనులు దగ్గర ఉండి పర్యవేక్షించిన వ్యక్తిగత కార్యదర్శి విజయ్ తెలియజేశారు. ఈ సందర్భం గా మాడుగుల మండలం కూటమి నాయకులు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# కైలాసపురం వద్ద రైల్వే భూముల వేలం

నగరం లోని జాతీయ రహదారిపై కైలాసపురం ప్రాంతంలో గల రైల్వే భూములను వేలం వేస్తున్నట్లు రైల్ ల్యాండ్ డెవలెప్ మెంట్ అథారిటీ ప్రకటించింది. నివాస ప్రాంతంగా గృహనిర్మాణాలు చేపట్టేందుకు 54,841.99 చదరపు మీ॥, వాణిజ్య అవసరాలకు నిర్మించే భవనాల నిమిత్తం 36,561.32 చ॥ మీల ప్రదేశాన్ని ఆగస్టు 19 వతేదీ లోగా ఈ బిడ్ ల ద్వారా విక్రయించనున్నట్లు ఆర్ ఎల్ డిఎ అధికారి ఖాసీం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మొత్తం ప్రదేశానికి 170 కోట్ల రూ॥ రిజర్వు ధరగా ప్రకటించారు. వివరములకు టెండర్ విజార్డ్.ఇన్/ఆర్ఎల్డిఎ వెబసైట్ సందర్శించవచ్చు. దొండపర్తి గ్రామం, సర్వే నెంబర్ 11, సీతమ్మధార మండల్, విశాఖపట్నం, చిరునామాతో పై ప్రాంతం రిజిస్టర్ చేయబడివుంది.

# డైట్ లో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే

## రాబోయే సవాళ్లను చిరునవ్వుతో ఎదుర్కోవాలి- ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తర కోస్తా ఆంధ్రలోని ప్రముఖ సాంకేతిక విద్యా సంస్థల్లో ఒకటైన అనకాపల్లిలోని డాడీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రముఖ విద్యావేత్తలు, గ్రాడ్యుయేట్లు, సాధకులు మరియు బహుముఖ వ్యక్తుల సమక్షంలో 2024 ఉత్తీర్ణత కోసం 2024 జులై 27న 'గ్రాడ్యుయేషన్ డే'ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి, ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ జేఎన్టీయూ గురజాడ, విజయనగరం, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ సిహెచ్. శ్రీనాథ్, గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్-అకడమిక్ కమిటీ, చైర్మన్, ముఖ్య అతిథి మరియు గౌరవ అతిథి యొక్క ఊరేగింపుతో సామరస్యపూర్వకమైన వేడుక అబ్బురపరిచింది.గ్రాడ్యుయేషన్ డే ప్రసంగంలో ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి గ్రాడ్యుయేషన్ విద్యార్థులు రాబోయే సవాళ్లను చిరునవ్వుతో ఎదుర్కోవాలని, వాటిని అధిగమించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. మారుతున్న సాంకేతిక ప్రపంచం గురించి ఆమె మాట్లాడుతూ, నైపుణ్యం పెంచుకోవాలనే దృక్పథం ఉన్నవారిదే భవిష్యత్తు అని అన్నారు. ఆమె వ్యక్తిత్వ వికాసానికి సంబంధించి జేఎన్టీయూ జిబి యొక్క సంక్షిప్త పదాన్ని ఉపయోగించారు మరియు ప్రస్తుత తరాల విద్యార్థులు ఎంచుకోవడానికి చాలా కెరీర్ అవకాశాలు కలిగి ఉండటం అదృష్టమని అన్నారు. గ్రాడ్యుయేట్లు సమాజాన్ని మార్చే ఉత్తమమైన ఆలోచనలను అందించడం ద్వారా సమాజానికి తిరిగి ఇవ్వాలని ఆమె భావించారు. పట్టభద్రులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో గౌరవ అతిథి శ్రీ సిహెచ్. శ్రీనాథ్ తమను గ్రాడ్యుయేట్లుగా చూసేందుకు ఎంతో కష్టపడిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌ను వారి చేతుల్లో ఉంచి వారి ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. ఉపాధి అవకాశాల కోసం వెతకడం కాకుండా తమ ఆలోచనలకు రూపమిచ్చి, వ్యవస్థాపకతలోకి అడుగుపెట్టడం ద్వారా అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన అన్నారు. గ్రాడ్యుయేట్లు గొప్ప కెరీర్‌కు పునాది వేస్తే ప్రాథమిక అంశాలకు కట్టుబడి ఉండాలని ఆయన గుర్తు చేశారు.తన ప్రసంగంలో శ్రీ. దేశాభివృద్ధిలో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌దే కీలకపాత్ర అని డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ నొక్కి చెప్పారు. దేశాభివృద్ధికి వారి నైతిక బాధ్యత, సహకారం గురించి ప్రతి విద్యార్థికి తన మాటలతో స్ఫూర్తినిచ్చాడు. విద్యార్థులను దేశ రాయబారులుగా అభివర్ణించిన ఆయన, ప్రపంచానికి సూపర్ పవర్‌గా ఉండాలనే లక్ష్యంతో దేశానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వారు ఇప్పుడు డైట్ పూర్వ విద్యార్థుల సంఘం)లో భాగమైనందున, వారి భవిష్యత్ ప్రయత్నాలకు ఇది వారికి మార్గనిర్దేశం చేస్తుందని ఆయన వారికి తెలియజేశారు. ఇన్స్టిట్యూట్‌ల సపోర్ట్‌కి సంబంధించిన రెగ్యులర్ అప్‌డేట్‌ల కోసం వారు daa.edu.in కి లాగిన్ చేయవచ్చు.విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు పిలుపునిచ్చారు. యాక్సెంచర్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి అగ్రశ్రేణి ఎంఎన్‌సిలలో స్థానం సంపాదించి, ఆయా సంస్థల్లో ఇన్స్టిట్యూట్ పేరు నమోదు చేసుకున్నందుకు విద్యార్థులను ఆయన అభినందించారు. ఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థులుగా వారు జూనియర్‌లకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టభద్రులందరూ తమ జీవితాల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా, ఉత్తమ అవుట్‌గోయింగ్ విద్యార్థిగా ఈసీఈ కి చెందిన పి శ్యామ ఒక ప్రత్యేకమైన ప్రశంసను అందుకుంది. ఆమెకు 250 గ్రాముల సిల్వర్ మెడల్ మరియు సర్టిఫికేట్ అందించారు. శ్రీమతి మొల్లి జహానవి, సివిల్, శ్రీమతి పి.తేజ శ్రీ, ఈఈఈ ఎమ్మెస్, ఏ. యశవంతిని - ఈసీఈ ఎం ఆర్, ఎంఆర్‌ఎల్ ఎస్ ఐ ఎస్ టి ఏ సాయి -సిఎస్ఈ, ఎం.ఎస్.ఎం హారిక సిఎస్ఇ- ఏఐఎం ఎల్- మరియు ఎమ్మార్ లకు 50 గ్రాముల వెండి పతకాలు అందించబడ్డాయి. . డి. శ్రీ హరి సాయి కుమార్ -సిఎస్ఇ- డిఎస్ వారి ప్రత్యేక విద్యావిషయక విజయాలు. ఈఈఈకి చెందిన ఎమ్మార్ జి గౌతం పట్నాయక్‌కు అత్యంత ప్రామిసింగ్ స్టూడెంట్ అవార్డు లభించింది సుమారు 460 మంది విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు అందజేశారు. డయాస్‌లోని సభ్యులు, గ్రాడ్యు యేట్లు మరియు సందర్శకులందరూ జాతీయ గీతాన్ని ఆలపించడంతో చిరస్మరణీయమైన రోజు ముగిసింది.

# సామాజికవేత్త కోరుకొండ కాశీ లేని లోటు పూడ్చలేనిది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో కొట్నివీధికి చెందిన కోరుకొండ కాశీ మరణం ఎంతో బాధాకరమైనదని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆయనతో సత్ సంబంధాలు ఉన్న రాజకీయ సామాజిక వర్గానికి చెందినవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణం ఎందరినో దుఃఖ సాగరంలో ముంచేసింది. ఆయన సామాజికవేత్తగా చేసిన ఎన్నో మంచి కార్యాలలో కొన్ని పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,స్కూల్ ఫీజులు కట్టడం, చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం. గాంధీ బొమ్మ సెంటర్లో కళాకారులకు ఆయనే పెద్దదిక్కుగా వ్యవహరించారు., తూర్పు కాపు సంఘం లో అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు, వంగవీటి రంగా చనిపోయినప్పుడు ఆర్టీసీ బస్సు దగ్ధం కేసులో జైలు జీవితం గడిపారు. మాజీ మంత్రులు గుడివాడ గురునాధరావు దాడి వీరభద్ర రావు కు ముఖ్య అనుచరుడిగా పేరుగాంచారు, ముఖ్యంగా పేదలంటే అమితమైన ప్రేమ, వారికి ఎటువంటి కష్టం వచ్చినా ముందు నేనున్నానంటూ భుజం తట్టేవారు. జీవితం ఎప్పుడు విజయాలను ఇవ్వదు అవకాశాలు మాత్రమే ఇస్తుంది అలాంటి అవకాశం కోసమే చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని పలువురికి మార్గదర్శకంగా పైకి వచ్చి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఎందరికో కొండంత ధైర్యం అయిన కోరుకొండ కాశీ మరణ వార్త తెలుసుకున్న అభిమానులు తండోప తండాలుగా తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాశి అంతిమ యాత్రలో ఆయన పాడి మోసి సదా నీ జ్ఞాపకాలతో ఇవే మా కడసారి చూపులంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.